# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ బుధవారం, 12 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 216 పేజీలు 09 వెల : 6/-


## కాలుష్య కోరల్లో
# మూసి జీవనది

- చౌటుప్పల్ ప్రాంత అన్నదాతల పచ్చని పొలాలు, భూగర్భ జలాలను కలుషితం చేస్తూ కబళిస్తున్న దివీస్ ఇతర రసాయన పరిశ్రమల కాలుష్యం?
- యదేచ్ఛగా అనుమతులతో ఫార్మా, కెమికల్ పరిశ్రమల ఏర్పాటు
- తాళ్ల సింగారం స్వాములవారి లింగోటం గ్రామాల మధ్య పిల్లాయిపల్లి మూసి కాలువకు గండి కొట్టి సృష్టించబడుతున్న కృత్రిమ కుంటలు.. మూసి నీటి తరలింపు
- నిత్యం విషం చిమ్ముతున్నా.. కండ్లున్న కబోదులుగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు..
- 'సుభాష్ పాలేకర్ ప్రకృతి వ్యవసాయానికి, జీవవైవిధ్యానికి మ్రోగుతున్న ప్రమాద ఘటికలు'?
- రైతులకు సాగునీటి సరఫరా పేరిట మూసి కాల్వకు గండి. !
- అక్రమంగా పొలాల మధ్య నుండి పైప్ లైన్ ద్వారా తరలించుకపోతున్న దివీస్, ఇతర ఫార్మా పరిశ్రమలు ?
- సృష్టించబడ్డ రోడ్డుకు అడ్డంగా పైపులు.. ప్రజలు, రైతులు, గీత కార్మికులు, పశువులు, గొర్రెల కాపరులకు ఇబ్బందులు?

9లో..

## రైతులు ఆందోళన చెందొద్దు

- పర్వతగిరి రిజర్వాయర్ ద్వారా పంటకు సాగునీరు అందేలా కృషి చేస్తా
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



8లో..

## రెండు నెలల్లో ఆర్ఆర్ఆర్
# ఉత్తర భాగానికి అన్ని అనుమతులు

- ఆ తర్వాత కేంద్ర ఆమోదం కోసం ప్రధానికి ఫైల్
- కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి గడ్కరీ హామీ : మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి వెల్లడి
- నేషనల్ ప్రాజెక్టులు, రోప్ వే, ఇతర అంశాలపై గడ్కరీతో కోమటిరెడ్డి భేటీ



న్యూఢిల్లీ : రాబోయే రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి అన్ని అనుమతులు ఇచ్చి, క్యాబినెట్ ఆమోదం కోసం ప్రధానికి పంపుతామని కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్టు రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. మంగళవారం నాడిక్కడ ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, చామల, రఘువీర్ రెడ్డి, రామసాయం రఘురాం రెడ్డితో కలిసి మంత్రి కోమటిరెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో ఆర్అండ్‌బీ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, స్పెషల్ సెక్రెటరీ దాసరి హరిచందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్- విజయవాడ ఆరు లైన్ల రోడ్డు, 12 ఆర్వోబీలు తదితర అంశాలపై కేంద్ర మంత్రితో చర్చించారు. ఆ తర్వాత రాష్ట్రంలో పలు విమానాశ్రయాల గురించి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌ను కలిసి చర్చించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. 2018-19లో రీజనల్ రింగ్ రోడ్డు ప్రకటించగా.. అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తాము అధికారం చేపట్టిన తర్వాత 14 నెలలుగా కేంద్రంతో టచ్‌లో ఉంటూ ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసికెళుతున్నట్టు చెప్పారు. ఇప్పటికే జంగారెడ్డి-భువనగిరి వరకు టెండర్లు పిలిచామన్నారు. '95శాతం భూసేకరణను కూడా క్లియర్ చేశాం. కేంద్రం నుంచి క్లియరెన్స్ వచ్చాక వారికి పరిహారం అందిస్తాం. అయితే, ఇంతకంటే

మిగతా 8లో..

# సర్కారును చీల్చి చెండాడుదాం

### ఇచ్చిన గడువిక చాలు.. : కేసీఆర్

- ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి
- ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరు
- రాష్ట్రంలోని రైతాంగ సమస్యలపై రణభేరి మోగిద్దాం
- బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు మద్దతిద్దాం
- ఉద్యోగుల సమస్యలపై ఉభయ సభల్లో గళమెత్తాలి
- బీఆర్ఎస్‌పై తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టాలి
- పార్టీ ప్రజాప్రతినిధులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'ఏడాదిలోనే తెలంగాణ అల్లకల్లోలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నిర్దయగా ఏడిపిస్తున్నది. బట్టల దుకాణం నుంచి బంగారం షాపు దాకా బాధపడని మనిషి లేడు. వాళ్లకు 15 నెలల సమయం ఇచ్చినం. ఆ గడువు చాలు. ఇక చీల్చిచెండాడండి' అని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పార్టీ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం తెలంగాణభవన్‌లో పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. బుధవారం నుంచి ప్రారంభం కానున్న శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై చీల్చి చెండాడాలని సూచించారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రణభేరి మోగించాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఎండిన పంటలు, దొరకని సాగునీరు, అందని కరెంటు, కాలిపోతున్న మోటర్లు మొదలైన రైతాంగ సమస్యలపై ఉభయసభల్లో పోరాటం చేయాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న మంచినీటి కొరత తదితర అంశాలపై శాసనమండలి, శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న రైతాంగ స్థితిగతులను కండ్లకు కట్టి ఆ సమస్యల పరిష్కారం విషయంలో సర్కార్ మెడలు వంచి రైతాంగానికి న్యాయం చేసే దిశగా కార్యాచరణ ఉండాలని, ఆ దిశగా సభలో ప్రస్తావించాలని కేసీఆర్ ఉద్బోధించారు.

బీసీ, ఎస్సీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా.. : బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు మద్దతుగా బీఆర్ఎస్ తన గొంతు వినిపించాలని ప్రజాప్రతినిధులకు కేసీఆర్ సూచించారు. గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ కార్యక్రమాల అమలులో విఫలమైనందుకు ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా దయనీయంగా మారి, గురుకుల పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. గురుకులాల నిర్వహణ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగట్టాలని సూచించారు. విద్యార్థుల ఓవర్సీస్ సాలర్‌షిప్స్ విడుదల చేయకపోవడం, వైద్యరంగంలో దిగజారుతున్న ప్రమాణాలు తదితర ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రయోజనాలు, డీఏలు, పీఆర్సీ అమలు కోసం ఉద్యోగ సోదరుల పక్షాన సభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా కొట్లాడాలని సూచించారు. దళితబంధు నిలిపివేతపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

ప్రజల గొంతుకగా నిలవాలి : కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు పడుతున్న కష్టాలు వెలుగులోకి తెచ్చి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి గొంతుకగా ఉభయసభల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కేసీఆర్ ఉద్బోధించారు. ఉభయసభలు ప్రారంభమయ్యే నిర్దేశిత

మిగతా 9లో..

## ఎస్ఎల్‌బీసీ
# టన్నెల్‌లోకి రోబోలు


- రంగంలోకి మొత్తం నాలుగు రోబోలు షీర్‌జోన్‌లో సహాయక చర్యల కోసం..



స్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యల కోసం రోబోలను వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సొరంగం కూలిన షీర్ జోన్ ప్రాంతంలో పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉంది. గల్లంతైన వారిలో కొంత మంది అక్కడ ఇరుక్కొని ఉంటారని సహాయక బృందాలు అంచనా వేస్తున్నాయి. అయితే రెస్క్యూ బృందాలు లేదా యంత్రాలు అక్కడికి వెళ్లి తవ్వకాలు జరిపితే మళ్లీ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆ ప్రాంతంలో రోబోల ను వినియోగించాలని నిర్ణయించారు. అందుకోసం రూ.4 కోట్లు మంజూరు చేశారు. హైదరాబాద్‌కు చెందిన అన్వీ రోబోటిక్స్ ఈ బాధ్యతలను తీసుకుంది. మంగళవారం సంస్థ ప్రతినిధులు ఒక మద ర్ రోబోను తీసుకొచ్చారు. కమ్యూనికేషన్, నావిగేషన్ తదితర ఏర్పాట్లు చేసుకునేందుకు ఆ రోబోను లోపలికి తీసుకెళ్లారు.బుధవారం ఉదయం వరకు మరో మూడు రోబోలు టన్నెల్‌కు చేరుకోనున్నాయి. మదర్ రోబో మిగతా రోబోలతో సమన్వయం చేసుకుంటుంది. మిగిలిన మూడు రోబోల్లో ఒకటి బండ రాళ్లను తుక్కు చేసి బయటకు తరలిస్తుంది. మరొకటి గట్టిగా ఉన్న మట్టిని తవ్వుతుంది. ఇంకొకటి బు రదను బయటకు తీసి పంపిస్తుంది. అక్కడ ఏదైనా ప్రమాదం జరిగే పరిస్థితి ఉంటే మదర్ రోబో గుర్తిస్తుంది. టన్నెల్‌లో డీ1, డీ2 ప్రాంతంలో తవ్వకాలు సాగుతుండగా మరోసారి క్యాడవర్ డాగ్స్‌ను లోపలకు తీసుకెళ్లి పరిశీలన చేశారు. డీ2 ప్రాంతంలో తవ్వకాలు దాదాపు పూర్తి కాగా అక్కడి నుంచి డీ1కు గుంత తవ్వుతున్నారు. డీ1 దగ్గర బుధవారం వరకు కార్మికుల జాడ లభించే అవకాశం ఉంది.

## పాకిస్థాన్‌లో రైలు హైజాక్

- 30 మంది భద్రతా సిబ్బంది హతం, బందీలుగా 182 మంది
- బెలూచిస్తాన్ వేర్పాటు వాదుల దాష్టీకం ప్రయాణికులను వదిలిపెట్టిన బిఎల్ఏ



ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో ప్యాసింజర్ రైలు హైజాకింగ్‌కు గురైంది. బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ(బిఎల్ఎ) అనే వేర్పాటు వాదులు 500 మంది ప్రయాణికులతో వెళుతున్న క్వెట్టా - పెషావర్ జాఫర్ ఎక్స్ ప్రెస్ రైలును మంగళవారంనాడు హైజాక్ చేశారు. 30మంది భద్రతా సిబ్బందిని హతమార్చి, మరో182మంది వివిధ విభాగాల భద్రతా బలగాలను బందీలుగా చేసుకున్నారు. ఆ తర్వాత మిగతా సాధారణ ప్రయాణికులను విడుదల చేశారు. వారిలో పిల్లలు, మహిళలు ఉన్నారు. పెషావర్‌కు వెళ్తుండగా గుడాలార్ పిరు కోనేరి స్టేషన్ల మధ్య ఈ రైలును హైజాక్ చేశారు. తొలుత వేర్పాటువాదులు రైలుపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. బిఎల్ఏ సాయుధులు రైలు మార్గాన్ని పేల్చివేసి, ఒక సొ రంగ మార్గం వద్ద జాఫర్ ఎక్స్ ప్రెస్ ట్రైన్‌ను నిలిపివేశారు. భద్రతా దళాలతో సహా రైలులోని

మిగతా 9లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## రైతుల కష్టాలు పట్టించుకోరా...!

### రైతులకు శాపంగా కాలువల్లో చెత్త.. కాలువలను కబ్జా చేస్తూ నిర్మాణాలు..

### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ బెల్లాల్ చెరువు నుంచి కాలువల ద్వారా సాగు నీటిని వదలడంతో పూర్తిస్థాయిగా పంట పొలాలకు నీరు అందడం లేదని ఆయ కట్టు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్ట ణంలో రోజు రోజుకూ ఆక్రమణలు ఎక్కువవుతున్నాయి.కాలువపై కప్పు వేసి నిర్మాణాలు సాగి స్తున్నారు.అధికారులకు పట్టడం లేదు.అక్రమార్కులు చేయి తడపడంతో అధికారులు చూసీ చూడ నట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి షర్బత్ కెనాల్ ప్రాంతం లో దుకాణ దారులు ఇష్టారీతిన కాలువపై కట్టడాలు కడుతూ చెత్తాచెదారం వేయడంతో నీరు ముందుకు రాక అక్కడే నిలిచిపోతుందని రైతులు వాపోయారు.నీరందక పంట పొలాలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తీవ్రంగా నష్ట పోతు కాలువలో చెత్తను తామే శుభ్రం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వా పోయారు.ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## దర్పల్లి, సిరికొండ మండలాల్లో వరి పంటను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





దర్పల్లి, సిరికొండ మండలాల్లోని ఆయా ప్రాంతాలలో ప్రస్తుత యాసంగిలో రైతులు సాగు చేస్తున్న వరి క్షేత్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు. బోరుబావుల కింద సాగవుతున్న వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది అన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. దర్పల్లి మండలం చెరువుతండా శివారులో ఒడ్డేటి చిన్నసాయిలు, సిరికొండ మండలం పెద్దవాల్గోట్ శివారులో శోభన్ రాజు అనే రైతులకు చెందిన వరి పైర్లు పాక్షికంగా కొంత విస్తీర్ణంలో ఎండుముఖం పట్టడాన్ని గమనించిన కలెక్టర్, అందుకు గల కారణాల గురించి వ్యవసాయ అధికారులను, సంబంధిత రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేవలం బోరు బావులపైనే ఆధారపడి పంటలు వేసిన తరుణంలో ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటిపోయి వరి పంటకు పూర్తి స్థాయిలో సాగు నీరు అందడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పై మండలాలలో ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారు,ఎంత విస్తీర్ణంలో పంట ఎండిపోయే దశకు చేరింది,మిగితా విస్తీర్ణంలో వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది,ఎన్ని తడులు నీరు అవసరం అవుతుంది,గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది,ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఎండు ముఖం పడుతున్న పంటలకు సాగు అందించేందుకు వీలుగా ఏవైనా ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులో ఉంటే పరిశీలించాలని అధికారులకు సూచించారు. కాగా, సాగునీటి విషయమై రైతుల్లో అవగాహన పెంపొందించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.కనీసం వచ్చే యాసంగి సీజన్లో నైనా సాగునీరు వనరుల లభ్యతను బట్టి తగిన పంటలు వేసుకునేలా చైతన్యపరచాలని సూచించారు. ముఖ్యంగా బోరు బావులపైనే ఆధారపడి పంటలు పండిస్తున్న రైతులకు భూగర్భ జలాల పరిస్థితి గురించి వివరిస్తూ, రబీలో పూర్తి విస్తీర్ణంలో వరి పంట వేయకుండా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. అందు బాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించు కునేలా చూడాలని, క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు,సూచనలు అందిం చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, ఏ.ఓలు బి. శ్రీనివాస్ రావు, వెంకటేష్, ఏ.ఈ.ఓ లక్ష్మిప్రసన్న, తహసీల్దార్ మాలతి తదితరులు ఉన్నారు.

## పెరిగిన కరువు భత్యం అమలు చేయాలి

### టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ( టి యు సి ఐ అనుబంధం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీడీ యాజమాన్యాల సంఘం అధ్యక్ష, కార్యదర్శులను కలిసి నోటీసు ఇచ్చి, యూనియన్ కార్యాలయం శ్రామిక భవన్, కోటగల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి పెరిగిన కరువు భత్యం వెంటనే అమలు చేయాలని బీడీ పరిశ్రమల యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. వీడీఏ కరువు భత్యం 104 పాయింట్లు పెరిగిందని, దీని ప్రకారం వేయి బీడీలకు మొత్తం కూలీ రేటు 261.97పైసలు అవుతుందన్నారు. నెలసరి ఉద్యోగులకు నెలకు రూ.312, బీడీ ప్యాకర్లకు రోజుకు 10రూపాయల 40 పైసల చొప్పున పెరిగిందన్నారు. పెరిగిన కరువు భత్యం రూపాయలను ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలు అలసత్వం ప్రదర్శిస్తే, కరువు భత్యం అమలు కోసం బీడీలు చుట్టే కార్మికులు నెలసరి జీతాల ఉద్యోగులు, బీడీ ప్యాకర్లు ఆందోళనకు సిద్ధం కావాలని బీడీ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరేందర్, ఉపాధ్యక్షుడు కట్ల రాజన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంప్రసాద్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు డి. రాజేశ్వర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, జగిత్యాల జిల్లా బాధ్యులు భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## టీయుఎఫ్ఐడీసీ నిధులతో రోడ్స్, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి

### అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలి

### ఆర్ అండ్ బీ అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

టి యు ఎఫ్ ఐ డి సి కింద మంజూరైన నిధులతో నిజామాబాద్ అర్బన్ పరిధిలోని డివిజన్లో రోడ్డు, డ్రైనేజీ పనులను పూర్తి చేయించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సంబంధిత అధికారులకు సూచించారు. సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బీ అధికారులతో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు టీయుఎఫ్ఐడీసీ కింద డివిజన్ కు కోటి రూపాయల చొప్పున మంజూరు అయిన నిధుల పెండింగ్ విషయం గతంలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇంచార్జి మంత్రి స్పందించి 2023 మార్చ్ పెండింగ్ లో ఉన్న టీయుఎఫ్ఐడీసీలో 38 కోట్ల రూపాయలు కార్పొరేషన్ లో డివిజన్ల అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందన్నారు. టీయుఎఫ్ఐడీసీ కింద విడుదలైన నిధులను డివిజన్లో రోడ్స్,డ్రైనేజీ పనులు పాక్షికంగా,అసంపూర్తిగా జరిగిన పనులను పూర్తి చేయాలనీ అధికారులకు జరిగిందన్నారు. కాంట్రాక్టర్లు పనులు నాణ్యతతో చేపట్టాలని, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి ప్రజా ఉపయోగం లోకి తీసుకురావాలని సూచించారు. అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలనీ అన్నారు. నగరంలో రోడ్ మరమ్మతులు జరగడం లేదని, గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. నగరంలో గుంతలు పుడ్చాలని అదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈ ఈ శ్రీమాన్ నారాయణ, డీ ఈ ప్రవీణ్, మునిసిపల్ డీ ఈ రషీద్, కాంట్రాక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## వెల్నెస్ సెంటర్ వద్ద పడిగాపులు

### వెల్నెస్ సెంటర్లో సేవలకు ఆటంకాలు.. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

### రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ సిటీ





ఉద్యోగ,పెన్షనర్ల, జర్నలిస్టుల అవుట్ పేషంట్ ( ఓపి) సేవల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్నెస్ సెంటర్ లో గత వారం రోజులుగా మందులు ఇచ్చేందుకు సరైన సిబ్బంది లేక అనేక ఇబ్బందులు గురవుతున్నామని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే.రామ్మోహన్రావు ఆరోపించారు.ముఖ్యంగా మంగళవారం ఓపి సేవలు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. ఫార్మసిస్టులు లేక మందులు ఇవ్వలేదని,ఇంటర్నెట్ సేవలు లేవని,పవర్ లేదని,సరిపడా ఫార్మసిస్టులు అందుబాటులో లేరని తదితర కారణాలతో పెన్షనర్లకు మందులు ఇచ్చేందుకు గత వారం రోజులుగా ఇబ్బంది పడుతు న్నారన్నారు. దాదాపు 25 మంది సిబ్బంది.ఈ వెల్నెస్ సెంటర్లో ఉన్న కూడా ఈ పరిస్థితి ఉండటం దారుణ మని ఆయన అన్నారు. కామారెడ్డి తదితర సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన సీనియర్ సిటిజెన్లు గత వారం రోజులుగా అనేక ఇబ్బందులు పడుతున్నారని,ఫార్మసీ సిబ్బం దిని అందు బాటులోకి తీసుకొచ్చి వెల్నెస్ సెంటర్ పనితీరును మెరుగుపరచాలని ఆయన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ రోజు 200 మందికి పైగా సీనియర్ సిటిజనులు గంటల తం బడి వెల్నెస్ సెంటర్ లో పడిగాపులు కాసి వెనుతిరిగి పోయారని ఆయన అన్నారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి.ఈ సమస్యను పరిష్కరించే మార్గాలను సమకూర్చాలని ఆయన కోరారు.

## చేపల పట్టేందుకు వెళ్లి వ్యక్తి మృతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



చేపల పట్టేందుకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయి గల్లాంతై మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలోని అంబం(వై )గ్రామ శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.అంబం (వై )గ్రామానికి చెందిన కొత్తోళ్ల ఒడ్డెన్న(55) అనే వ్యక్తి గ్రామ శివారులోని పెద్దవాగులో సోమవారం సాయంత్రం చేపలు పట్టేందుకు వెళ్ళాడు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయి గళ్ళంతయ్యాడు.ఇది గమనించిన స్థానికులు 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు.అక్కడికి చేరుకొన్న పోలీసులు కొంతసమయం వరకు వెతకగా గట్టుపై దుస్తులు, చెప్పులు కనబడడంతో నీటిలో గల్లంతు అయినట్లు నిర్ధారించారు.గల్లంతు అయిన వ్యక్తి ఆచూకి లభించకపోవడంతో పోలీసులు వెనుదిరిగి వెళ్లిపోయారు.మంగళవారం ఉదయం మృతదేహం తేలడంతో శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నేడు ఆకాశవాణిలో డీఈవో అశోక్ పరిచయ కార్యక్రమం

### రానున్న ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణపై దిశా నిర్దేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



పదవ తరగతి పరీక్షల నిర్వహణ, పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థుల సన్నదత, పలు కీలక అంశాల గురించి నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ తో పరిచయ కార్యక్రమం ఉదయం 7 గంటల 50 నిమిషాలకు ఆకాశవాణి నిజామాబాద్ (103.2 మొబైల్ యాప్ ద్వారా ప్రసారం కానున్నది. కావున జిల్లాలో ఉన్న అన్ని యాజమాన్యాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని అవగాహన చేసుకుని విద్యార్థిని, విద్యార్థులకు తగు సూచనలను ఇవ్వవలసిందిగా కోరారు.

## పోరాటాలతో పాటు మహిళలను చైతన్య పరచడం అభినందనీయం






### సీనియర్ సివిల్ జడ్జ్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ పద్మావతి

### ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో పోరాటాలతో పాటు మహిళలను చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. పద్మావతి అన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఐద్వా జిల్లా కార్యదర్శి బెజుగం సుజాత అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా డిఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి పి. పద్మావతి, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బీ, గైనకాలజిస్ట్ డాక్టర్ బండారి సుజాత, ఇంటర్నేషనల్ స్విమ్మర్ అన్నపూర్ణ హాజరయ్యారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.పద్మావతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఎదుగుతున్నారని అన్నారు.ఐద్వా మహిళా సంఘం పోరాటాలే కాకుండా మహిళలను చైతన్య పరచడంలో ముందుంటుందని అభినందించారు. మహిళాలకు ఉన్న సమస్యలను జిల్లా న్యాయ సలహా సంస్థలకు తెలియజేస్తే వారి సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తామని అన్నారు. మహిళలు చదువుల్లోనే కాకుండా పోరాటాలలో ముందుండాలని తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ బండారి సుజాత మాట్లాడుతూ మహిళలు స్వశక్తిగా ఎదగాలని, సొంత నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలని హితవు పలికారు. టెక్నాలజీని అందిపుచ్చుకొని మహిళా హక్కులను తెలుసుకొని ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు ఆడ మగ అనే భేదం లేకుండా పిల్లల్ని సమానంగా చూసినప్పుడే ఈ సమాజం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఉమెన్ వెల్ఫేర్ చైల్డ్ ఆఫీసర్ రసూల్ బి మాట్లాడుతూ మహిళల పై దాడులు జరిగితే సఖి సెంటర్ల ద్వారా, అంగన్వాడీల ద్వారా సమాచారం అందించాలని అన్నారు. మహిళలకు సమస్యలు వస్తే ఈ టోల్ ఫ్రీ నంబర్లకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సఖి హెల్ప్ లైన్ 181 సమాచారం అందిస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఐద్వా ఇలాంటి సెమినార్లు అనేకంగా నిర్వహించి మహిళలలో చైతన్యం నింపాలని పొగిడారు. అనంతరం ఇంటర్నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ స్విమ్మర్ అన్న పూర్ణ ఆకాశంలో సగం అమ్మలో సగంగా మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని, వారందరూ ఐక్యంగా వారి సమస్యలపై పోరాటాలు చేయాలని సూచించారు. అదేవిధంగా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథులతో పాటుగా మహిళా జర్నలిస్టులను, ఆర్టిజన్, అంగన్వాడీలను ఆశలను సన్మానించారు. ఇందులో భాగంగా మహిళ పోరాట యోధురాల్ల చరిత్రను తెలపడం కోసం రమాబాయి, సావిత్రిబాయి పూలే, ఝాన్సీ లక్ష్మీబాయి చిన్నారుల వేషధారణతో పాటుగా ఆటపాటలతో, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి సిరిపలింగం బృందం ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత, స్వర్ణలత రేణుకా, కలా, రేఖ, శ్రీదేవి, విమల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించిన గౌడ సంఘం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణం పాన్ గల్లి లో గల గౌడ సంఘం మున్సిపల్ కు చెల్లించాల్సిన ఆస్తి పన్ను మంగళవారం చెల్లించారు.రూ.2,68,768 సంఘ సభ్యులు మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సరేష్ గౌడ్,సెక్రెటరీ సుదర్శన్ గౌడ్, కోశాధికారి కొయ్యడా శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/12/2025 6:08 AM Page 3

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రజాస్వామ్యాన్ని బతికించని జిల్లా విద్యాశాఖ అధికారి

**డీఈవో కళ్ళు తెరిపించాలని అంబేద్కర్ కు వినతిపత్రం**

**అందజేసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సమాజంలో ప్రజాస్వామ్యాన్ని బ్రతికించలేని జిల్లా విద్యాశాఖ అధికారి కళ్ళు తెరిపించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని పులాంగ్ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేసిన అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని ప్రెసిడెన్సీ ఇంటర్నేషనల్ (ఆరావళి క్యాంపస్) పేరుతో విద్యాశాఖ నుంచి ఎటువంటి పర్మిషన్ లేకుండా బిల్డింగ్ పూర్తి కాకముందే పెద్ద పెద్ద బ్యానర్ లతో తప్పుడు ప్రచారాలు చేస్తూ భాజాప్తగా విద్యార్థుల దగ్గర నుంచి అడ్మిషన్ పేరుతో 50% ఫీజు ముందే వసూలు చేస్తున్నా పట్టించుకోక పోగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుంచి జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేసి కలెక్టర్ కు పూర్తి వివరాలు తో నివేదిక అందజేయడం జరిగిందన్నారు. దీనిపై కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి చెప్పినా పట్టించుకోకుండా ఉండటం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా స్కూల్ ముందర ధర్నా చేసిన ఫలితం లేకపోయిందన్నారు. ఈ విషయంలో విద్యాశాఖ అధికారి పట్టించుకోకుండా ప్రెసిడెంట్ విద్యాసంస్థలు యాజమాన్యం పై చర్యలు తిసుకొకుండా ఎంతకు అమ్ముడు పోయారని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం గా ముక్కు సూటిగా ప్రశ్నిస్తు న్నామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ముందటనే భాజాప్తగా తప్పులు చేస్తున్నా ఎందుకు ప్రశ్నించట్లేదని అన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి కళ్ళు తెరిపించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. ప్రెసిడెన్సీ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోక పోతే మాత్రం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రంజిత్, నవీన్ కృష్ణ, విట్టల్, పవన్ పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయాన్ని దర్శించుకొన్న డిఎల్పిఓ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్ డిఎల్పిఓగా నాగరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు నాగరాజు బాన్సువాడ నుండి బోధన్ కు బదిలీపై వచ్చిన ఆయన మంగళవారం ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ పంచాయతీ ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. 100 శాతం పన్నుల వసూళ్లకు కృషి చేయాలని సూచించారు. అనంతరం జాన్కంపేట్ శివారులోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దర్శించికొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఎంపీవో మన్మోహన్ శాస్త్రి, సెక్రటరీ ప్రేమ్ దాస్ లు ఉన్నారు.

# పసుపు పంట విక్రయాలపై పకడ్బందీ పర్యవేక్షణ

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**అదనపు కలెక్టర్ కు పర్యవేక్షణ బాధ్యతలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





నిజామాబాద్ మార్కెట్ యార్డ్ లో పసుపు పంట విక్రయాలపై గట్టి పర్యవేక్షణ జరుపుతున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పసుపు విక్రయాల సందర్భంగా రైతులకు ఏ దశలోనూ నష్టం వాటిల్లకుండా వారు మోసాలకు గురి కాకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని అన్నారు. పసుపు క్రయ విక్రయాల నిశిత పరిశీలనకై సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ రైతుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా కృషి చేస్తారని అన్నారు. అధికారులతో పాటు అదనపు కలెక్టర్ కూడా పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. మార్కెట్ యార్డ్ లో పసుపు పంట క్రయవిక్రయాలు సజావుగా జరిగేలా, రైతులకు మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా సరైన గిట్టుబాటు ధర అందేలా, సకాలంలో వారికి ట్రేడర్లు డబ్బులు చెల్లించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ జరుపుతారని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని కలెక్టర్ సూచించారు. పసుపు పంట కొనుగోళ్లలో ఎవరైనా మోసాలకు పాల్పడుతూ రైతులకు నష్టం చేకూరేలా వ్యవహరిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# మహిళా గౌరవమే మానవ మనుగడ

**మోపాల్ మండల విద్యాధికారి గేమ్ సింగ్**


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



సమాజంలో మహిళ మూర్తులను గౌరవించినప్పుడే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మహిళా చైతన్యం ప్రపంచాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందని మన మధ్య ఉన్న మహిళలను సగౌరవంగా చూడడం, సత్కరించుకోవడం చాలా మంచి సంప్రదాయమని మోపాల్ మండల విద్యాధికారి గేమ్ సింగ్ అన్నారు. మంగళవారం సిర్పూర్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థిను లందరికీ కూడా చక్కగా చదువుకొని అన్ని అవకాశాలను వినియోగించు కొని జీవితంలో రాణించాలని, చదువు ద్వారా ఉద్యోగాలు సాధించాలని ఆర్థిక స్వేచ్ఛ అన్నింటికంటే గొప్ప ఆత్మ గౌరవాన్ని కలిగిస్తుందని అందుకని ఆడపిల్లలు అందరూ శ్రద్ధగా చదువు కోవాలని కోరారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానో పాధ్యాయులు వి.సత్యనారాయణ మాట్లాడుతూ మహిళా శక్తి అత్యున్నతమైందని, ఇంటి నుంచి మింటి దాకా ఎగిసిన చైతన్యం స్త్రీలదని, మనతోపాటు సమాజ అభివృద్ధిలో సగభాగంగా నిలిచిన స్త్రీలు భవిష్యత్తులో సంపూర్ణంగా అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఈ సందర్భంగా తమతో కలిసి సేవలందిస్తున్న ఉపాధ్యాయిని లకు సత్కారం అందించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టిటియు జిల్లా అధ్యక్షులు లాటికర్ రాము పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో ప్రాథమిక పాఠశాల సిర్పూర్ ప్రధానోపాధ్యాయిని నాగమణి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు లలిత, శ్యామల, వందన, గాయత్రీ, నీలేశ్ లను ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించింది. ఈ సభలో ఉపాధ్యాయులు టి. మోహన్, డి. అక్బర్ బాష, డాక్టర్ హజారే శ్రీనివాస్, డాక్టర్ కాసర్ల నరేష్ రావు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ పేరు మార్చొద్దు

**పి డి ఎస్ యు, ఎస్ ఎఫ్ ఐ డిమాండ్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు జిల్లాలోని తెలంగాణ యూనివర్సిటీ పేరును మార్చాలని ఆలోచన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్ యు, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ యాదగిరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, యూనివర్సిటీ అధ్యక్షులు జే. శివ మాట్లాడుతూ ఎన్నో ఉద్యమ పోరాట ఫలితంగా ఎంతోమంది బలిదానాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని అన్నారు. అదే ఉద్యమ స్ఫూర్తితో నిజామాబాద్ జిల్లాలోని విద్యార్థులు, విద్యార్థి నాయకులు, ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా ఉద్యమ చేయడం వలన ఈ తెలంగాణ యూనివర్సిటీ నిజామాబాదులో సాధించుకోవడం జరిగిందన్నారు. కానీ ఉద్యమ స్ఫూర్తిని నీరుగార్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ యూనివర్సిటీ పేరును మార్చాలని ఆలోచన దుర్మార్గమైనదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ యూనివర్సిటీ పేరును మార్చాలి అనే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని, ఈ అవినీతిని ప్రాలదోలాలని, యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలని ఆలోచన చేయకుండా ఉద్యమ స్ఫూర్తికి కేంద్రమైన తెలంగాణ యూనివర్సిటీని మాత్రం పేరు మార్చాలని ఆలోచన అన్యాయమైనదన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో సమస్యలు పరిష్కరించే దిశగా అధిక నిధులు కేటాయించే దిశగా అభివృద్ధికి అభివృద్ధి వైపు ఆలోచించాలని కోరారు. దేశంలోని ఆంధ్రప్రదేశ్లో ఆంధ్ర యూనివర్సిటీ, ఢిల్లీలో ఢిల్లీ యూనివర్సిటీ, పంజాబ్లో పంజాబ్ యూనివర్సిటీ, ఈ విధంగా ఆయా రాష్ట్రంలో రాష్ట్రాల పేర్లతో యూనివర్సిటీలు ఉన్నాయి అదే సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ యూనివర్సిటీ ఉంటే ఏమైందన్నారు. తెలంగాణ యూనివర్సిటీ పేరు మార్చవద్దని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు సతీష్, మనోజ్, సంతోష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్వికెఎస్ హెచ్- 58 రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ముష్కే నరసయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం(టిఆర్వికెఎస్) హెచ్ - 58 యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ముస్కే నరసయ్యను నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని స్నేహ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నికైన నరసయ్య యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ, విద్యుత్ కార్మికుల సమస్యల పట్ల, కార్మికుల హక్కుల కొరకు ముందుండి పోరాడుతానని, సమస్యల పరిష్కారానికి ఎప్పుడు ముందుంటానని, ఏలాంటి సమస్య ఉన్న కార్మికుల పక్షాన స్పందించి, వారి వెంటే ఉంటానని తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను, యూనియన్ అభివృద్ధి కొరకు తన వంతుగా పాటుపడుతానన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి, డివిజన్, రీజనల్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్, రీజనల్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ పేరు మార్చడం సరైంది కాదు

**తే.యూ పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో ధర్నా**




టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్/ డిచ్పల్లి

తెలంగాణ అనే పదం ఉద్యమానికి ప్రతీక, చిరస్మరణీయమైన పేరును మార్చి ఈశ్వరి బాయి యూనివర్సిటీ గా మార్చలని చూడటం సరైంది కాదని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు తెలంగాణ యునివర్సిటీ పి డి ఎస్ యు కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1960 నుంచి 2014 వరకు సుదీర్ఘ చరిత్ర కలిగిన తెలంగాణలి పేరును మార్చటం అంటే తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతియటమే అన్నారు. ఎంతో మంది త్యాగాలు, త్యాగాల గాయాలు, ఉద్యమ స్పూర్తి కలిగిన తెలంగాణ పేరును అలాగే ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎవరు అధికారంలోకి వస్తే వాళ్ల తల్లిదండ్రుల పేర్లు ప్రభుత్వ సంస్థలకు పెట్టుకోవడం పద్ధతి కాదని విమర్శించారు. ప్రతి రాష్ట్రంలో ఆ రాష్ట్రం పేరుతో అనేక యూనివర్సిటీలు దేశంలో ఉన్నాయని, మన రాష్ట్రంలో ఏకైక యూనివర్సిటీకి తెలంగాణ అని పేరు ఉందని దీన్ని కూడా మారిస్తే చరిత్ర కలిగిన రాష్ట్రానికి అవమానకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యునివర్సిటీ పేరు మార్చే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. లేని పక్షంలో తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాల్సి వస్తుందని తెలిపారు. జిల్లా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు వెంటనే దీనిపై స్పందించి పేరు మార్చకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తే.యూ పి.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్, హుస్సేన్, కిరణ్, ఆకాష్, రమ్య, ప్రవీణ, రాజు, లావణ్య, సరిత, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి మండలంలో నేడు కామదహనం, రేపు హెూలీ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో హెూలీ పర్వదిన వేడుకలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ప్రతి యేడాది హెూలీ పండగ వేడుకలను సంప్రదాయంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న సంగతి తెలిసిందే. ఈయేడాది హెూలీ పండగను సార్గమ్మ దేవతలు కొలువున్న గ్రామాల్లో ఒకరోజు ముందుగా హెూలీ వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా నేడు కామాదహనం కార్యక్రమాలు నిర్వహించనుండగా 13న గురువారం హెూలీ సంబరాలను జరుపుకోనున్నారు. అలాగే సార్గమ్మ దేవతలు లేని గ్రామాల్లో గురువారం కామాదహనం కార్యక్రమాలు నిర్వహించనుండగా, శుక్రవారం హెూలీ పండగ జరుపుకోనున్నారు.



# హౌసింగ్ బోర్డు నూతన కమిటీ అధ్యక్షులుగా కట్ల వెంకన్న ఏకగ్రీవఎన్నిక

**హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో మంగళవారం హౌసింగ్ బోర్డ్ కమ్యూనిటీ హాల్ లో హౌసింగ్ బోర్డు కాలనీవాసులు కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారులిఈ సమావేశంలో పాత కమిటీ కాలపరిమితి కావడంతో ఆ కమిటీని రద్దుచేసి. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హౌసింగ్ బోర్డు నూతన కమిటీ అధ్యక్షులుగా కట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా గార్లపాటి జయపాల్ రెడ్డి, కోశాధికారిగా బానోత్ ఖాసీం లను కమిటీ పూర్తిస్థాయిలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కట్ల వెంకన్న మాట్లాడుతూ. హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని నా మీద ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి అన్ని విధాలుగా తన శక్తి మేరకు కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ సభ్యులందరినీ కలుపుకొని కాలనీలోని అన్ని సమస్యలను పరిష్కారానికి తోడ్పడుతానని తెలిపినారు. మహబూబాబాద్ పట్టణంలో ఆదర్శవంతమైన కాలనీగా పేరు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తానని నూతన అధ్యక్షులు కట్ల వెంకన్న తెలిపినారు.

# ట్రేడ్ మెన్స్ లకు సూటబుల్ జాబ్ ఒప్పందం హర్షణీయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




సింగరేణిలో మైనింగ్ సూపర్వైజర్ల మాదిరిగా ట్రేడ్ మెన్స్ లకు సైతం మెడికల్ ఇన్ వ్యాలిడేషన్ అయితే సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇచ్చుటకు ఒప్పందం కుదుర్చుకోవడం హర్షనీయమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి) ట్రేడ్ మెన్స్ నాయకులు టేకుమట్ల తిరుపతి తెలిపారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయం ట్రేడ్ మెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ, గత శుక్రవారం సింగరేణి సిఎండి బలరాం తో గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ నాయకులు మధ్య జరిగిన సీఎండి స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సమావేశంలో ట్రేడ్ మెన్స్ లకు సైతం సూపర్వైజర్ లాగా సూటబుల్ జాబ్ ఇచ్చుటకు అంగీకరించారని తెలిపారు. దీనికి కృషిచేసిన సిపిఐ కొత్తగూడెం శాసనసభ్యులు, యూనియన్ గౌరవాధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు కు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లకు ట్రేడ్ మెన్స్ ల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ మెన్స్ నాయకులు ఎన్ రాజ్ కుమార్, భాస్కర్, కే వేణు, జి రాజశేఖర్, ఎండి ముస్తాఫ్ అలీ, జగన్మోహన్, ఎస్ శ్రీనివాస్, లెక్కల రాజేష్, రాజేష్, కిరణ్, ఎస్ అనిల్, ఎస్ మహేష్, అన్వేష్ లు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
12-03-2025



# రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

### విలేకరుల సమావేశంలో ఘాటుగా విమర్శించి ప్రశ్నల వర్షం కురిపించిన మానాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



పసుపు రైతులు ఎట్టి పరిస్థితుల్లో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతుల సమస్యలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా శ్రమించిన ఓడిపోవడం నిరాశ పరిచిందని తెలిపారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు సిఎం అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఈ ఎన్నికల్లో ఓడిపోవడం నిరాశకు గురి చేసిందని, అంతేకాకుండా దశాబ్దాల పాటు ఈ రాష్ట్రాన్ని పాలించిన వారు ఒక నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారని, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 56 వేల ఉద్యోగాలు ఇచ్చిన పట్టభద్రులు ఎందుకు ఓటు వేయలేరో అనేది అర్థం కావడం లేదని, కొంతకాలంగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు లేక ఇబ్బంది పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చిందని అయిన కూడా ఎన్నికల్లో ఓటు వేయకపోవడం కొంత నిరాశ పరిచ్చిందన్నారు. పసుపు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పసుపు కొనుగోళ్లకు ప్రత్యేక అదికారిని నియమించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రత్యేక అదికారిని నియమించి రైతులకు న్యాయం చేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎంపి అరవింద్ పసుపు బోర్డ్ ను తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నాడని, నిజామాబాదులో పసుపు పండిస్తే బోర్డ్ ను ఢిల్లీలో పెట్టడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే పసుపు బోర్డ్ ను నిజామాబాద్ లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉ ఒదన్నారు. జిల్లాకు చెందిన వారే పసుపు బోర్డ్ చైర్మన్ గా వున్న పసుపు రైతులను మోసం చేస్తున్నారని, పసుపు రైతులకు అన్యాయం జరుగుతుంటే అరవింద్ ఎక్కడ మొహం పెట్టుకుంటాడో చెప్పవలసిన అవసరం వుంది అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. పసుపు ధర ఎందుకు తగ్గిందో చెప్పాల్సిన బాధ్యత జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పైన స్థానిక ఎంపీ అరవింద్ పైన ఉందని మానాల మోహన్ రెడ్డి అన్నారు. పసుపు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం పసుపు రైతుల సమస్యలు తీర్చే విధంగా ప్రాణాలిక రూపొందిస్తుంది అని కేంద్ర ప్రభుత్వంపై పసుపు రైతుల సమస్యల గురించి ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపి, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, బింగి శుభం, సాయి కిరణ్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# 40 నెలల్లో ఎస్టీపీపీ 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ పూర్తి చేయాలి

- వచ్చే నెలలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి
- ప్లాంట్ నిర్మాణానికి బిహెచ్ఇఎల్ తో ఒప్పందం
- సింగరేణి సిఎండి ఎన్ బలరామ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని జైపూర్ వద్ద గల 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా, సోమవారం ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బిహెచ్ఇఎల్) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చు కుంది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరపున సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ తో పాటు ఈ అండ్ ఎం డైరెక్టర్ డి సత్యనారాయణ రావు, ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్వి సూర్యనారాయణ, డైరెక్టర్ పి అండ్ పి కె వెంకటేశ్వర్లు, కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటి వ్ డైరెక్టర్ ఎస్డి ఎం సుభానీ, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బిహెచ్ఇఎల్ నుంచి జనరల్ మేనేజర్, హెడ్ పార్థసారథి దాస్, జిఎం జోగేష్ గులాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ మాట్లాడుతూ, గరిష్టంగా నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు. ఇచ్చిన షెడ్యూల్ లోపే పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకుని త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ జిఎం అండ్ హెడ్ పార్థసారథి దాస్ మాట్లాడుతూ, సింగరేణి పవర్ ప్లాంట్ ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

### ప్లాంట్ పూర్తయితే ఏటా 300 కోట్ల రూపాయలు లాభాలు

ఈ ఒప్పందం ప్రకారం బిహెచ్ఇఎల్ సంస్థ 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించి బాయిలర్స్, టర్బైన్స్, జనరేటర్ల (బిటీజి) ఏర్పాటుతోపాటు అన్ని రకాల సివిల్ తదితర అన్ని నిర్మాణాలను 48 నెలల్లో అనగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి సంస్థ 2016లో పూర్తయిన 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం విజయవంతంగా నడుస్తూ, కంపెనీకి ప్రతి ఏడాది సుమారు 450 కోట్ల రూపాయల వరకు లాభాలను ఆర్జించి పెడుతుంది. ఇప్పటివరకు ఈ ప్లాంటు సుమారు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ను రాష్ట్ర అవసరాలకు అందించింది. ఈ నేపథ్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పలుమార్లు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాలలో కెల్లా అత్యధికంగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పిఎల్ఎఫ్) సాధిస్తూ, జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఇదే ప్రాంగణంలో సింగరేణి సంస్థ మరో యూనిట్ స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీనితో ఈ కొత్త ప్లాంట్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, నిర్మాణ పనులకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ ప్లాంట్ పూర్తయితే సింగరేణి సంస్థకు ఏడాదికి మరో 300 కోట్ల రూపాయల వరకు లాభాలు చేకూరే అవకాశం ఉంది. ఇది సింగరేణి ప్రగతికి ఎంతో దోహదపడుతుంది.

# వాకర్స్ ఏక రూప దుస్తులు విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ కు సంబంధించిన వాకర్స్ ఏక రూప దుస్తులను (టీషర్ట్స్) మంగళవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తౌటం శివాజీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ కు డ్రెస్ కోడ్ ను విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా రాముని చెరువు కట్టపైన వాకింగ్ చేసే వాకర్స్ సభ్యులు డ్రెస్ కోడ్ ధరించడం వలన కుల మతాలకు అతీతంగా, భాషా ప్రాంతీయ భేదాలకు తావులేకుండా సభ్యులలో సోదర భావం, స్నేహభావం పెంపొందుతుందని తెలిపారు. వాకర్స్ హం సబ్ ఏక్ హై అనే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వాకర్ సభ్యులకు డ్రెస్ కోడ్ ఎంతో దోహద పడుతుందన్నారు. అదే విధంగా రాముని చెరువు కట్ట పైన వాకర్స్ ఎదుర్కొనే సమస్యలను దశల వారిగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు బూర్ల జ్ఞాని, కార్యదర్శి పూదరి నర్సయ్య, సురేందర్ లు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మిక సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్ 58 యూనియన్ రీజినల్ కార్యదర్శి ముష్క నరసయ్య అధ్యక్షతన జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో మంగళవారం యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ - 2025, డైరీని, టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ గంగాధర్, డిఈ ఖైజర్, ఏడి వేణుగోపాల్, రూరల్ ఏడి వెంకటేశ్వర్లు, ఎంఆర్టి ఏడి శ్రీనివాస్, బెల్లంపల్లి 2టౌన్ ఏడి రాజశేఖర్, రూరల్ ఏడి రవికుమార్, రిటైర్డ్ ఏఈ కుమార్, ఏఈ లు మంచెర్ల శ్రీనివాస్, అన్నం రమేష్ లు హాజరై, క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ, వారి అనుభవాలను, యూనియన్ సభ్యులకు అందజేస్తూ, సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అశోక్ రావు, సిహెచ్ లక్ష్మణ్, విజయ్ ఆనంద్, కొంక శ్రీనివాస్, కొదురుపాక శ్రీనివాస్, సుధాకర్, జి దామోదర్, వినోద్, కృష్ణ, నరేష్, ఉస్మాన్, ఓ శ్రీనివాస్, జాల తిరుపతి, పైడాకుల తిరుపతి, ఎం మహేశ్వర్ రెడ్డి, పన్యాల రాజయ్య, ఆఫీస్ ఖాన్, జావాజీ మహేష్, మెరుగు మహేష్ లు పాల్గొన్నారు.

# బొగ్గు, క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో పరస్పర సహకారం

### ఎన్ఎండిసి, సింగరేణి నిర్ణయం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




బొగ్గు రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి దేశ అవసరాల దృష్ట్యా క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లోకి అడుగు పెట్టాలని కృత నిశ్చయంతో ఉందని, ఈ నేపథ్యంలో గత 60 ఏళ్లుగా ఖనిజాల ఉత్పత్తిలో అంతర్జాతీయ అనుభవం ఉన్న జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండిసి) తో కలిసి నడిచేందుకు సంసిద్ధంగా ఉన్నామని సింగరేణి సిఎండీ ఎన్ బలరామ్ తెలిపారు. సోమవారం సాయంత్రం సింగరేణి డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి ఎన్ఎండిసి సిఎండీ అమితావ ముఖర్జీ, ఆ సంస్థ డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విదేశాల్లో క్రిటికల్ మినరల్స్, ఇతర ఖనిజాల మైనింగ్ లో అపార అనుభవం ఉన్న ఎన్ఎండిసి సహకారం తమకు ఎంతగానో దోహదపడుతుందని సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ అభిప్రాయ పడ్డారు. క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో మేథో విజ్ఞానాన్ని పంచుకునేందుకు ఐఐటీ- హైదరాబాద్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి సాంకేతికత, మానవ వనరులపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలను వివరించారు. ఎన్ఎండిసి సిఎండి అమితావ ముఖర్జీ మాట్లాడుతూ, దేశ ఇంధన అవసరాలు తీర్చడంలో సింగరేణి, ఖనిజ వనరులను జాతికి అందించేందుకు ఎన్ఎండిసి లు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి సహకరించేందుకు ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామన్నారు. రానున్న రోజుల్లో తాము చేపట్టబోయే ప్రాజెక్టుల్లో సింగరేణిని సహ భాగస్వామిగా చేసుకునే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. అలాగే జార[illegible]ండ్ లో తమకు దక్కిన బొగ్గు బ్లాక్ లోనూ అవసరమైతే సింగరేణి సహకారం తీసుకుంటామన్నారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లడానికి సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ఎండిసి డైరెక్టర్ కమర్షియల్ విశ్వనాథ సురేశ్, డైరెక్టర్ టెక్నికల్ వినయ్ కుమార్, డైరెక్టర్ ప్రొడక్షన్ జయ్ దీప్ దాస్ గుప్తా, డైరెక్టర్ పర్సనల్ ప్రియదర్శిణి గడ్డం, సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ పి అండ్ పి కె వెంకటేశ్వర్లు, కోల్ మూమెంట్ ఈడీ ఎస్డీ ఎం సుభానీ, ఫైనాన్స్ జిఎం సుబ్బారావు లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వినియోగదారుల వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అంతర్జాతీయ వినియోగదారుల వారోత్సవాల పోస్టర్ ను నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి ఎన్. అపర్ణ చెట్ల మీద ఆవిష్కరించారు. సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ అంతర్జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు 7వ తేదీ మార్చు నుంచి 15వ తేదీ వరకు జరుగుతున్న క్రమంలో నిజామాబాదులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వినియోగదారుల హక్కుల చైతన్య కార్యక్రమం జరిగింది. ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వినియోగదారుల చైతన్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్. అపర్ణ సెలక్షన్ గ్రేట్ సెక్రటరీ హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి వ్యక్తి మరణించేంతవరకు అలాంటి వినియోగదారులకు ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది హక్కులు అమల్లో ఉన్నాయని, ఆ హక్కుల పట్ల నిజామాబాద్ జిల్లాలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంక్షేమ సమితిని అభినందించారు. వినియోగదారుల చైతన్య సదస్సును పాఠశాల, కాలేజీ స్థాయిలలో నిర్వహించాలని సంఘ నాయకులు సూచించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ క్రియాశీలక పాత్ర వహిస్తుందని తెలిపారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పెందుట అనిల్ కుమార్, సందు ప్రవీణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్దేశించిన పోస్టర్ ఎనిమిది వినియోగదారుల హక్కులకు సంబంధించిన దానిని ఎన్. అపర్ణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు పెందుట అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, జిల్లా సంయుక్త కార్యదర్శి మహాదేవుని శ్రీనివాస్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు పొడపెల్లి అనిల్, రూరల్ డివిజన్ అధ్యక్షుడు యాటకర్ల దేవేష్, గైని రత్నాకర్, వియన్ వర్మ, రాజుల రామనాథం, ప్రవళిక, గడప రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 2రోజుల జైలు శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష పడినట్లు ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణా రెడ్డి తెలిపారు.ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఆదివారం నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన జాన్కంపేట గ్రామానికి చెందిన షేక్ అమీర్ కు రెండు రోజుల జైలుశిక్ష విధించారు.షేక్ అమీర్ ను స్థానిక పోలీసులు కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ స్టేట్ మెజిస్ట్రేట్ శేష తల్పసాయి 2రోజులు జైలు శిక్ష విధించారు.మద్యం తాగి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరమని తాగి వాహనాలు నడపరాదని ఎస్సై తెలిపారు.

# నూతన ప్రెస్ క్లబ్ కమిటి ఎన్నిక

### మాక్లూర్ మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు మహేందర్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటిని, ప్రెస్ సభ్యులు ఏకగ్రీవంగా మంగళవారం మాక్లూర్ కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాముల్ల మహేందర్ (నవ తెలంగాణ) ఉపాధక్షులు దమ్మాయి రమేష్, (మన తెలంగాణ) క్యాషియర్ నీరడి శంకర్, (కె6) ప్రధాన కార్యదర్శి శ్యామలపోతన్న, (నమస్తే తెలంగాణ) సంయుక్త కార్యదర్శి మూడబాయ్ నవీన్ (సూర్య) సలహాదారులుగా మాసం సుదర్శన్, (ఈనాడు,) కములపురం పోశెట్టి (సాక్షి) ఎన్నక య్యారు. సభ్యులుగా సాయి ప్రదీప్,( ఈనాడు) అరున్ (ఆంధ్రప్రభ), రాజు (ప్రజాక్షేత్రం) సతీష్, (ప్రజాప్రజాపక్షం) బాబన్న, (టైమ్స్ఆఫ్వార్త) ఎన్నికయ్యారు.

# అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్‌ల అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో మాక్లూర్ మండల గ్రామాలకు సంబంధించిన, ఇటీవల ప్రభుత్వం నుండి వచ్చిన ఎస్ డి ఎఫ్, సి ఆర్ ఆర్ కి సంబందించిన ప్రొసీడింగ్స్ కాపీ లను, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అందజేశారు . ఈ సందర్భముగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి ఉండడం వలన ఈ అభివృద్ధి పనులకు నిధులు తీసుకురావడం జరిగిందని, అలాగే ఈ నిధులు ఆర్మూర్ నియోజక వర్గానికి తీసుకురావడానికి సహకరించిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఎక్సైజ్ మరియు పర్యాటకశాఖ జూపల్లి కృష్ణారావు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాజీ మంత్రివర్యులు బోధన్ శాసనసభ్యులు ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. రానున్న రోజులలో స్థానిక సంస్థలకు సంబంధించిన ఎలక్షన్లలో మన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సర్పంచులను ఎంపీటీసీలను జడ్పిటిసి లను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. ఇదే కాక మీ గ్రామాలలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న దానికి నిధులు సమకూర్చి గ్రామాభివృద్ధికి నేను తప్పకుండా కృషి చేస్తానని, సంబంధిత మంత్రుల దగ్గరకు వెళ్లి నిధులు సమకూరుస్తానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలను ఆరు గ్యారెంటీలను, ప్రజల వద్దకు తీసుకెళ్లి నిరుపేదలైన అర్హులైన కుటుంబాలకు లబ్ధి చేకూర్చాలని, కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలోమాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి ప్రకాష్, మార్కెట్ యార్డ్ నిజామాబాద్ కమిటీ సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు , మాక్లూర్ సొసైటీ చైర్మన్ బూరోళ్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## మహిళలపై హింసను నిలువరిద్దాం..వారిని ఎదగనిద్దాం.. ప్రోత్సహిద్దాం..

**హక్కులను కాపాడుదాం..**

**రక్షణగా నిలబడుదాం.. -**

**"మానసికంగా పరిపూర్ణ ఆరోగ్యాంగా ఉండడం ద్వారా కోరుకున్న రంగంలో చక్కటి అభివృద్ధి సాధించవచ్చు. -**

**కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం. "**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం, కో చైర్ పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం ఖైత్లాపూర్ లోని చీర్స్ ఫౌండేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పిల్లలకి అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుంది అని చెప్పిన.. కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదన్నారు. "శక్తి స్వరూపిణి స్త్రీ.. బహుకృత రూపిణి స్త్రీ.. బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ మానవ సృష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు. తల్లిగా తోబుట్టువుగా భార్యగా బిడ్డగా భిన్నరూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివి అని తెలిపారు. మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదని తెలియజేశారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకొంటుంటామని అది సత్యమన్నారు స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయని తెలిపారు. మానవ జాతికి మహిళ ఒక వరం. మహిళాభ్యుదయానికి చిత్తశుద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు. శ్రీమతి ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ పరిశుభ్రత జీవన విధానం కావాలన్నారు. యుక్త వయస్సు ప్రారంభంలో ఉన్న బాలికలు తమ శరీరంలో జరుగుతున్న మార్పులను గుర్తించి, వాటి పట్ల అవగాహనా పెంచుకోవాలన్నారు. ఉత్తమ ఆహారపు అలవాట్లు, చక్కటి నిద్ర మానసిక ఆర్యోగని స్తాయన్నారు. మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని తెలిపారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటిని చక్కదిద్దడంలోనే కాదు..అంతరిక్షంలోనూ విహరిస్తున్నారని తెలిపారు. దేశ రక్షణలోనూ మేము సైతం అంటూ బాధ్యతలు తీసుకుని, విజయవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలు, వ్యవసాయం, వైద్యం, విద్య, రాజకీయం.. ఇలా ఏ రంగమైనా ఆకాశమేహద్దుగా మహిళలు దూసుకుపోతున్నారని తెలియజేసారు. యువత ఆకర్షణలతో పేడదోరణి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలపై దృష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, గురువులు పెట్టుకొన్న ఆశలను నెరవేర్చాలని తెలిపారు. ఆరోగ్యమైన పౌరులు దేశప్రగతికి కీలకమన్నారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మేడ్చెల్ జిల్లా ఉపాధక్షురాళ్లు జ్యోతి, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రామగాళ్ల రమాదేవి, సంధ్య, డివిజన్ ల అధ్యక్షురాళ్లు మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, విజయలక్ష్మి, యమున రాధ, గుండా జ్యోతి, . బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏ ఏం సి డైరెక్టర్స్ అరుణ్ గౌడ్, నరేష్, పవన్, మహిళా సీనియర్ నాయకురాళ్లు బండి సుధ, కైలా, కల్పన, నాగ శిరీష, రామేశ్వరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మంగళవారం రోజున భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఖమ్మం వారి ఆధ్వర్యంలో పాతర్లపాడు గ్రామ హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు స్కేల్లో పెన్నులు మెటీరియల్స్ ఉచితంగా అందించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో కామన్ ఎగ్జామ్ లో ఎలాంటి టెన్షన్స్ పెట్టుకోకుండా ఫ్రీగా ఎగ్జామ్స్ రాయాలని 10/10 ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గురువులకు మంచి పేరు తేవాలని విద్యార్థుల క్రమశిక్షణతో తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని వారు కోరినారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సేవా సమితి జిల్లా బాధ్యులు ఆలస్యం నరసింహారావు , ఆదినారాయణ మూర్తి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య ,మాజీ ఉపసర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాస్ రావు తదితర గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ ఉచితంగా అందిస్తున్న సత్యసాయి సేవా సమితి వారికి పాఠశాల తరపున విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపినారు.

## 4 విడతలలో ఇందిరమ్మ ఇండ్లకు నిధుల విడుదల

**రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల**

**ఇందిరమ్మ ఇండ్లు మంజూరు: మంత్రి పొంగులేటి**

టైమ్స్ ఆఫ్ వార్త వైరా



ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇబ్బందులు ఏర్పడకుండా గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి వైరా మండలం పుణ్యపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేసి, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ10 సంవత్సరాలు గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలనే లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పెట్టుబడి పెట్టలేని వారికి మహిళ సంఘాల ద్వారా సాధారణ వడ్డీకి లక్ష రూపాయల రుణం ఇప్పించేందుకు కలెక్టర్ తీసుకున్న చర్యలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గురించి మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, కేవలం ఒక ఇంటిగా కాకుండా కుటుంబం ఆశలు దీనిపై ఉంటాయని గుర్తుంచుకొని పని చేయాలని మంత్రి ఆదేశించారని తెలిపారు. సొంత ఇల్లు ఉంటే కుటుంబ అభివృద్ధికి పునాదిలా పని చేస్తుందని, పిల్లల చదువు, మహిళల ఆర్థిక స్థిరత్వానికి ఉపయోగపడుతుందని అన్నారు. మన సొంత ఇండ్లు నిర్మించుకునేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉంటామో, అంతే జాగ్రత్తగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు సొంత ఇల్లు అందిస్తున్నామన్నారు. ప్రజలు ఇచ్చిన శక్తితో సీఎం రేవంత్ రెడ్డి, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు వైరా మండలంలో ఈశాన్యం వైపు ఉన్న పుణ్యపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకున్నామని తెలిపారు. పుణ్యపురం గ్రామంలో దాదాపు 108 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని తెలిపారు. కోటి 70 లక్షల రూపాయలతో సిరిపురం నుంచి పుణ్యవరం వరకు రోడ్డు మంజూరు చేసామని, అదేవిధంగా గ్రామంలో 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. రైతు భరోసా క్రింద గ్రామంలో 511 మంది రైతులకు అధికారులు 66 లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు అందించామని అన్నారు. మన గ్రామంలో 149 మంది రైతులకు కోటి 34 లక్షల వరకు రుణమాఫీ జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు పుణ్యపురం గ్రామస్తులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, హౌసింగ్ పిడి బి. శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వైరా మండల తహసీల్దార్ కెవి. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సరస్వతి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు దేశబోయిన చిన్న వెంకయ్య అకాల మరణం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశబోయిన చిన్న వెంకయ్య(75) అకాల మరణం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది వెంకయ్య పార్థవదేవానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపం వ్యక్తం చేసినారు .ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలస్య శంకర్ ,గురజాల జయకుమార్, బైరు వెంకటేశ్వర్లు,కంభం నాగేశ్వరరావు, కందరబోయిన చిన్న సైదులు ,దేవర లచ్చయ్య, కంభం శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...





టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆవరణలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ మహిళలు విద్యాపరంగా, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరంగా, ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్, తో పాటు పరిపాలన అధికారి, సిబ్బంది, విద్యార్థినిలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా హెూలీ (లెంగి )ఉత్సావము





టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గాంధారి మండల కేంద్రంలో గిరిజనులు హెూలీ లెంగి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ గుడి సమీపంలో బంజారా సాంప్రదాయ నృత్యమైన హెూలీ లెంగీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు గిరిజన సాంప్రదాయ దుస్తులు ధరించి, గిరిజనులతో కలిసి పాటలకు నృత్యం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా గిరిజన సాంప్రదాయ దుస్తులు ధరించి నాట్యంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ, మహాశివరాత్రి నుండి దాదాపు 15 రోజులు పౌర్ణమి ఉపవాస దీక్షతో జరుపుకునే లింగీ పండుగలో పాల్గొనడం ఆనందకరమని తెలిపారు. గిరిజనుల హెూలీ లెంగీ పండుగకు ఆహ్వానించబడటం సంతోషకరమని,ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మదన్ మోహన్తో కలిసి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, గాంధారి మండల మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ మండల అధ్య క్షులు, రాష్ట్ర బంజార సంగం అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల నాయాకులు, ఎల్లారెడ్డి నియోజకవర్గ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు బంజారా సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు.

## బీపీ ,షుగర్ పరీక్షలు.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు నాగులవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్ బీపీ, షుగర్పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి రత్న, ప్రాథమిక ఆరోగ్య కేంద్రసిబ్బంది ,ఆయాలు ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల అక్రమ అరెస్ట్ హెయమైన చర్య...


**దుశ్చర్యకు పాల్పడిన ఉన్మాదులను కఠినంగా శిక్షించాలి..రాజేశ్వర్ రావు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాంధీనగర్ శివాలయంలో కొందరు గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడుతూ అక్కడ దుశ్చర్యకు వ్యతిరేకంగా వారిని వెంటనే అరెస్టు చేసి,కఠినంగా శిక్షించాలని శాంతియుతంగా హిందూ సంఘాలు,బిజెపి నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలుపడానికి వెళ్తే వారిని నిర్మానుషంగా అరెస్టు చేసి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్కి తరలించడం జరిగింది,స్థానిక నాయకుల ద్వారా విషయం తెలిసిన వెంటనే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హిందూ బంధువులను,భాజపా నాయ కులను,కార్య కర్తలను పరామర్శించి సంఘీభావం తెలిపారు,ఇలాంటి దుశ్చర్యకు పాల్పడిన ఉన్మాదులను కఠినంగా శిక్షించాలని,భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరువృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తూ, లేదంటే అందరం కలిసి న్యాయం జరిగే వరకు పోరాడుతామని వారు తెలియజేశారు...

## మిషన్ భగీరథ యాక్షన్ ప్లాన్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి ఎద్దటి నివారించుట కొరకు మండలంలో పలు గ్రామాల్లో గ్రామ కార్యదర్శులతో యాక్షన్ ప్లాన్ నిర్వహించారు . నాగులవంచలో గ్రామ కార్యదర్శి బి చిరంజీవి యాక్షన్ ప్లాన్ పై చర్చించారు. కార్యక్రమంలో ఈ ఈ యాదయ్య ,ఏ ఈ రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/12/2025 6:08 AM Page 6



# కంటి అద్దాలు అవసరమైన విద్యార్థులకు పంపిణీకి చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులలో కంటి అద్దాలు అవసరమైన వారికి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 20 మంది విద్యార్థులకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్, వైద్య అధికారులతో కలిసి కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని 568 పాఠశాలలు ఉండగా, ఇందులో 164 రెసిడెన్షియల్ పాఠశాలలలో 8 ఆర్బిఎస్కె బృందాల ద్వారా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, 1274 మంది విద్యార్థులకు కంటి సమస్యలు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరందరికీ కంటి వైద్య నిపుణులు డాక్టర్ యశ్వంత్ రావు, డాక్టర్ చంద్రబాన్, డాక్టర్ శిల్పశ్రీ, ఆప్తాల్మిక్ అధికారులు శంకర్, భాస్కర్ రెడ్డి ల ద్వారా ఫిబ్రవరి నెలలో ప్రభుత్వాసుపత్రిలో తిరిగి పరీక్షలు నిర్వహించి, అద్దాల కోసం వివరాలు పంపించడం జరిగిందని తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని బృందాల ద్వారా గుర్తించి, కంటి వైద్య నిపుణుల ద్వారా పరీక్షలు చేసి, అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, కంటి అద్దాలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. కంటి సమస్యలు రాకుండా ప్రతి ఒక్కరూ ఆహార అలవాట్లు మార్చుకోవాలని, ఏదైనా కంటి సమస్యలు ఆర్బిఎస్కె బృందాల ద్వారా గుర్తించి, ప్రభుత్వపరంగా చికిత్సలు పొందాలని తెలిపారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులు, వేసవికాలంలో వడదెబ్బ నుండి తీసుకోవలసిన జాగ్రత్తలపై ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలోని 1241 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డాక్టర్ అనిత, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ యశ్వంతరావు, వైద్యాధికారులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కృపాబాయి, డాక్టర్ అశోక్, డాక్టర్ శ్వేత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయింపు హర్షణీయం




**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, సామాజిక ఉద్యమ నేత డాక్టర్ అద్దంకి దయాకర్ కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీగా పేరు ఖరారు చేయడం హర్షనీయమని మాల మహానాడు నాయకులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద అద్దంకి దయాకర్ ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గజెల్లి లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు దాసరి రాములు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పలిగిరి కనకరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు మార్త కుమారస్వామి, జిల్లా కార్యదర్శి నాగుల దుర్గయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కొడెం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగుల నారాయణ, పౌల్, అధికార ప్రతినిధి బండ రవి, యువజన నాయకులు దాసరి అనిల్, రంజిత్, వార్డు పోశం, నరసయ్య, మద్దెల విజయ్, బన్న శ్రీనివాస్, నరసయ్య లు పాల్గొన్నారు.

# నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని సంఘం గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం, సేవా సంఘం ఫ్రెండ్సయూత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం వినూత్నంగా ప్రతి సంవత్సరం గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నసురుల్లాబాద్ మండల అంగన్వాడి సూపర్వైజర్ వాణి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఒకనాడు వంటింటికి మాత్రమే పరిమితమైన పరిస్థితి నుండి నేటి సమాజంలో అన్ని రంగాల్లోకి ముందు వర్షాల్లో ఉంటున్నారు. గర్భిణీలు బాలింతలు పౌష్టిక ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ రాథోడ్ మాట్లాడుతూ మహిళలు లేనిదే ఈ సృష్టి లేదు కావున మహిళలను సమానంగా గౌరవించుకోవడం మన ధర్మం అన్నారు. గర్భిణీ మహిళలకు సీమంతాలు నిర్వహించి గర్భిణీలకు పిల్లల పోషణను నిరంతరం పర్యవేక్షిస్తున్న అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్ లను ఈ సందర్భంగా సన్మానించడం జరిగింది. అనునిత్యం వారు పిల్లలు పోషణ గర్భిణీల పర్యవేక్షిస్తూ గ్రామ అభివృద్ధికి సేవలందిస్తున్న వారిని గుర్తించి గౌరవించుకోవడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు అంగన్వాడి టీచర్ లలిత, కవిత, జుబేదా, ఆశా వర్కర్ అక్షయ పాల్గొన్నారు.

# బోర్ల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రాజు



**టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:**

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం ప్రాథమిక పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు మంగళవారం బొర్లం గ్రామం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులలో సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యార్థు లు పాఠశాలకు ప్రతి రోజు హాజరయ్యే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగేశ్వర రావు, ఎంపీడీవో బషీరుద్దీన్, డిఎల్ఏఓ వెంకట సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ, గోపి, ఉపాధ్యాయులు అయ్యల సంతోష్, చైతన్య, సత్యనారాయణ రుక్మిణి, ఉన్నారు.

# తల్లిదండ్రులు మందలించారని యువకుని ఆత్మహత్య

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

పరీక్షల సమయంలో సెల్ ఫోన్ తో ఆటలాడవద్దని మందలించినందుకు యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని తాళ్లగురుజాల ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, తాళ్లగురజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్కపల్లి గ్రామానికి చెందిన మోటపలుకుల మనోజ్ కుమార్ (18) ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతూ, ఒక పరీక్ష రాసి వచ్చి, మరో పరీక్షకు ప్రిపేర్ అవ్వకుండా సెల్ ఫోన్ తో ఆటలాడుతున్నాడని, అతని తల్లిదండ్రులు మందలిచ్చినందుకు క్షణికావేశంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు తీసుకొని, తాగేశాడు. గమనించిన మనోజ్ కుమార్ కుటుంబ సభ్యులు అతనిని బెల్లంపల్లి ప్రభుత్వాసుపత్రి కి అక్కడి నుండి మెరుగైన చికిత్స కొరకు వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడినుండి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందించగా, చికిత్స పొందుతూ మనోజ్ కుమార్ సోమవారం మృతి చెందాడు. ఈ మేరకు మృతుని తండ్రి మోటపలుకుల స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

# ఫిమేల్ వాయిస్ సింగర్ గడ్డం రమేష్‌కు గౌరవ డాక్టరేట్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**




జిల్లాకు చెందిన సీనియర్ కళాకారుడు ఫిమేల్ వాయిస్ సింగర్ గడ్డం రమేష్ కు గుడ్ న్యూస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (యుఎస్ఏ) ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. గడ్డం రమేష్ ప్రస్థానం ప్రాథమిక విద్య నుండి ఫిమేల్ వాయిస్ తో పాటలు పాడుతూ, గాయకురాలు జానకి, సుశీల, చిత్ర లను అనుకరిస్తూ, తెలంగాణ జానకి, చిత్ర లుగా కొనియాడ బడుతూ, వారిని స్ఫూర్తిగా తీసుకొని, ఎన్నో మధురమైన పాటలు పాడారు. శ్రీవారికి ప్రేమలేఖలు లాంటి ఎన్నో ఎన్నెన్నో పాటలను తన యూట్యూబ్ ఛానల్ తో ప్రేక్షకులను అలరింప చేస్తు, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో కార్యక్రమాలతో ప్రజలని అలరింప చేస్తూ, పలు సేవకార్యక్రమాలలో తన వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారు. అతని ప్రతిభను గుర్తించి, న్యూయార్క్ గుడ్ న్యూస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (యుఎస్ఏ) ఆధ్వర్యంలో హైదరాబాద్ గన్ ఫౌండ్రీ సూర్య లేక్స్ కాంప్లెక్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల, యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మిస్ యూనివర్స్ సృజన, సినీ తారలు, నాయకులు, వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్ లు గడ్డం రమేష్ కు కల్చరల్ యాక్టివ్ ఫిమేల్ వాయిస్ క్రింద గౌరవ డాక్టరేటు ప్రధానం చేశారు. వారికి డాక్టరేట్ రావడం పట్ల ప్రముఖులు రాజకీయ నాయకులు బంధువులు, గోదావరిఖని, మంచిర్యాల ప్రజలు కళాకారులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, గౌరవ డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టరేట్ తో సమాజంలో బాధ్యత పెరిగిందని, కళాకారుడుగా జీవించడం, బ్రతకడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

# పెన్షన్ చెల్లింపులో జరిగే అవకతవకలను అరికట్టాలి

## డబ్బులు కాజేస్తున్న బిపిఎం లను సస్పెండ్ చేయాలి

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆసంపల్లి శివకుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

మండలంలోని పెన్షన్ చెల్లింపు లలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని, ప్రతి లబ్ధిదారుడి నుండి 16 రూపాయల డబ్బులను కాజేస్తున్న బిపిఎం లను వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆసంపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సీఈఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ, మండల పరిధిలోని బిపిఎం లో మండల పరిధిలోని పెన్షన్ దారులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు సంబంధించిన పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో ఒక్కొక్క వ్యక్తికి చెల్లిస్తున్నటువంటి 2016, 4016 రూపాయలలో లబ్ధిదారులకు 2వేలు, 4వేలు చెల్లిస్తూ 16 రూపాయలను బిపిఎం లు మాయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై అవకతవకలు పాల్పడుతున్న బిపిఎం లపై చర్యలు తీసుకోవాలని గతంలో మండల ఎంపిడిఓ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా, బిపిఎం లకు మద్దతుగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి, పెన్షన్ దారులకు చెందిన పెన్షన్ లలో అక్రమాలకు పాలుపడుతున్న బిపిఎం లు, వారికి సహకరిస్తున్న ఎంపిడిఓ పై విచారణ జరిపి, చట్ట పరమైన



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని సక్రమంగా లబ్ధిదారులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు ఆసంపల్లి అనిల్, నాయకులు ఆసంపల్లి ప్రమోద్ కుమార్, ఆసంపల్లి సతీష్ లు పాల్గొన్నారు.

# కళ్యాణి లక్ష్మి ,షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ : పోచారం శ్రీనివాస్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసం వద్ద ఈ జరిగిన కార్యక్రమంలో వర్ని, చందూర్, కోటగిరి, మండలాల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 82 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల వివరాలు వివరించారు. వర్ని మండలం లో 19 లబ్ధిదారులకు రూ.19 లక్షల 2 వేల 204లు, చందూరు మండలంలో ఏడు మంది లబ్ధిదారులకు ఏడు లక్షల ఎనిమిది వందల పన్నెండు రూపాయలు, కోటగిరి మండలంలో 56 మంది లబ్ధిదారులకు రూ.56 లక్షల 6 వేల 496లు మొత్తం కలిపి 82 మంది లబ్ధిదారులకు రూ.82 లక్షల 9 వేల 512లు మంజూరైనట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు గైక్వాడ్ హన్మంతు , కోటగిరి మండల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అనిల్ తోపాటు వర్ని, చందూర్, కోటగిరి మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గొడ్డలితో మహిళపై దాడి

## నిందితుడి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

## మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి

## పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



మద్యం మత్తులో త్రాగునీరు ఇవ్వలేదనే సాకుతో కందుల కుమార్ అనే వ్యక్తి పొగిడి రాంబాయి అనే మహిళపై పాశవికంగా గొడ్డలితో దాడి చేసిన సంఘటన పట్టణంలో చేటుచేసుకుంది. మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు తెలిపిన వివరాల ప్రకారం, పట్టణంలోని పాత సిఎస్పి రోడ్డులో నివాసం ఉన్న కుమార్ కొద్ది సంవత్సరాల క్రితం అనారోగ్యం బారిన పడి, ఆర్కే 5 ఏరియా నస్పూర్ కాలనీలో కుటుంబంతో సహా నిర్వహిస్తుండగా, నాలుగు రోజుల క్రితం పట్టణంలోని పాత సిఎస్పి రోడ్డులోని తన తల్లి ఇంటికి వచ్చిన కుమార్ అక్కడే మద్యం సేవిస్తూ ఉండసాగాడు. సోమవారం రాత్రి అతిగా మద్యం సేవించి సమీపంలోని రాంబాయి ఇంటికి వెళ్లి, త్రాగేందుకు నీరు కావాలని అడగగా, రాంబాయి కుమారుడు రవికుమార్ తాగేందుకు నీరు ఇవ్వగా, వాటిని తాగి వెళ్లిపోయాడు. మరల కొద్దిసేపటికి కుమార్ వచ్చి నీరు కావాలని అడగగా రాంబాయి నీళ్లు లేవని సమాధానం చెబుతూ, ఖాళీ బిందెను చూపించింది. కావాలని తనకు తాగేందుకు నీరు ఇవ్వడం లేదని కుమార్ బయటికి వెళ్లి, గొడ్డలి తీసుకువచ్చి, రాంబాయి పై దాడికి పాల్పడ్డాడు. ఇంట్లో ఉన్న రవికుమార్ బయటికి వచ్చేలోపే కుమార్ పరారయ్యాడు. సమాచారం పోలీసులకు అందించగా, వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రాంబాయిని చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం వరంగల్ కు తరలించారు. ఈ మేరకు రాంబాయి కుమారుడు రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుడి కోసం గాలిస్తుండగా, మంగళవారం జాతీయ రహదారి టోల్ గేట్ వద్ద పారిపోవడానికి సిద్ధంగా ఉన్న కుమార్ ను అదుపులోకి తీసుకొని, రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏఎస్ఐ లు మజీద్ ఖాన్, మల్లేష్, కానిస్టేబుల్ రాజేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# మౌలికవసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

## జీహెచ్ ఏం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



మాదాపూర్ డివిజన్ పరిధిలోని జైన్ అపార్ట్మెంట్,మై స్కేప్ అపార్ట్మెంట్ నందు స్థానికంగా నెలకొన్న సమస్యలను జి. హేచ్.ఎం.సి ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులు కాలనీ సభ్యులతో కలిసి పరిశీలించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ మాదాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతు న్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని తెలిపారు మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ /శేరిలింగం పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.మాదాపూర్ డివిజన్ పరిధిలోని జైన్ అపార్ట్మెంట్ మై స్కేప్ అపార్ట్మెంట్ నందు స్థానికంగా నెలకొన్న సమస్యలను జి.హేచ్.ఎం.సి ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులు డీ.ఈ,ఏ.ఈ ట్రాఫిక్ సిబ్బంది/కాలనీ సభ్యులతో కలిసి పర్యటించారు,చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు పరిశీలించారు,కాలనీలో నూతనంగా సీసీ రోడ్డు పనులను స్థానికులు జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు..

# బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతలు గుండారపు చక్రపాణి లలిత, వేణువంక సుమన్ శ్రీవిద్య సహకారంతో గర్భిణులకు బాలింతలకు,డయాలసిస్ రోగులకు,అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి లు తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని,గర్భిణీలు,బాలింతలు, రోగులు, అన్నార్తులు,ఆసుపత్రి సిబ్బంది,సాయి భోజన్ అందజేశారు.ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి లు మాట్లాడుతూ,ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అని తెలిపారు.బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం,సాయం అందించాలని అను కునే వారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు,జేరిపోతుల చంద్రకళ,సేవకులు ఆముదాల భారతి, ఒడ్డూరి రాజకుమారి, ఆరెల్లి కుమార్,పోతరాజుల తిరుపతి,ఎండి జిలానీ,కాడపాక మహేందర్,మల్లేష్ లు పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీమాన్ కాళుబాబా, శ్రీ రాంసింగ్ మహారాజ్, గాది ప్రతిష్టపాన మహోత్సవం



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని దుబ్బ తాండా లో మంగళవారం కాయితీ లాభానా ఆరాధ్య దైవం, శ్రీమాన్ కాళుబాబా, శ్రీ రాంసింగ్ మహారాజ్ వార్షిక మహోత్సవం సందర్భంగా శ్రీ హరి సింగ్ మహారాజ్ గారి కి గాది ప్రతిష్టపాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఇట్టి కార్యక్రమనికి యామాయకుంట సూరజ్ మహారాజ్, నాందేడ్ పరుశురాం మహారాజ్, బోర్గి మంగళ చంద్ మహారాజ్, జనగామ మోతిలాల్ మహారాజ్ మరియు లాభానా జాతీయ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ గారూ మరియు వివిధ తాండల నుండి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని, వారి ఆశీస్సులు పొందారు. భక్తుల జయజయధ్వానాలతో దుబ్బ తాండా మారుమోగింది.ఖేల్ ఖుద్, నృత్యాలతో అలరించిన భక్తులు మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన ఖేల్ ఖుద్ కార్యక్రమాలు, నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ భక్తులు తమ భక్తిని చాటుకున్నారు.మంగళవారం జెండా ఆవిష్కరణ, హోమం, భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి న్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు, గ్రామ ప్రజలు, నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సమావేశంలో పాల్గొన్న బాన్సువాడ ఏఎంసీ చైర్మన్...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతు వేదిక సమావేశంలో బాన్సువాడ నూతన ఏఎంసీ చైర్మన్ మంత్రి అంజవ్వ- గణేష్ భాగస్వాములయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగా కావేరి సన్న రకా ధాన్యం కు బోనస్ వర్తింప చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు ఏఈఓ, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రి వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలో ని రుక్మిణీ దంత వైద్యశాల, ఇంప్లాంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఆస్పత్రి యజమాని దంత వైద్యులు డాక్టర్ అచ్చుగట్ల జీవన్ వారి తండ్రి కీర్తి శేషులు అచ్చుగట్ల మారుతి జ్ఞాపకార్థం పట్టణంలో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల కు ఈ నెలలో జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల కు ఉచితంగా పరీక్ష సామగ్రి ని పంపిణీ చేశారు. సుమారు 135 మంది విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్లుఇతర పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు జీవన్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో అన్నప్రసాద వితరణ మహోత్సవం...




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం అమ్మవారి భక్తుడు గొల్లవాని సాయిలు ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ మహోత్సవం చేపట్టారు.అంతకు ముందు అమ్మవారికి జలాభిషేకం,పంచామృత అభిషేకం చేపట్టి,అందంగా ముస్తాబు చేశారు. ధూప, దీప,నైవేద్యాలు,సమర్పించి,హారతులు ఇచ్చారు.కాలనీ మహిళలచే సామూహిక కుంకుమార్చన చేపట్టారు.సాయంత్రం పల్లెకి సేవ, రాత్రి భజన చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు కమిటీ ప్రతినిధులు బాసం కాశీనాథ్, నరేష్,తోపాటు కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, పాల్గొన్నారు.

# డివిజి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం..

## యువనేత రామకృష్ణ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తత్రయ కాలనీ లో నివసించే ఉమ(45) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అశోక్, రామకృష్ణ, హరీష్, సోమయ్య గౌడ్, కృష్ణ మూర్తి, దేవేందర్ గౌడ్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాలకు అనుమతి



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో ప్రతి సంవత్సరం నిర్వహించే సీతారాముల కల్యాణ (64)వ కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ మంగళవారం డివిజనల్ రైల్వే మేనేజర్‌ను డిఆర్‌యు సిసి మెంబర్ మొగిలిపల్లి భూమేష్ కోరారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ సీతారాముల కమిటీ ఆధ్వర్యంలో అనుమతి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సహకరించిన అధికారులకు నిర్వహణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంయుక్త కార్యదర్శి కొడిశ్యాల శివకుమార్, కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు

# బాన్సువాడ ఏఎంసీ చైర్మన్ ను సన్మానించిన ఆలయ కమిటీ ప్రతినిధులు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నూతన ఏఎంసీ చైర్మన్ మంత్రి అంజయ్య గణేష్ ను మంగళవారం గౌలిగూడ హనుమాన్ మందిర్ ఆలయ కమిటీ ప్రతినిధులు పూలమాల, శాలువా, జ్ఞాపికతో, ఘనంగా సన్మానించి, అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌలిగూడ హనుమాన్ మందిర్ ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యం పట్టివేత



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీ, విద్యానగర్ కాలనీలలో అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యం స్థావరాల పై మంగళవారం కరీంనగర్ యూనిట్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, మంచిర్యాల సివిల్ సప్లై డిప్యూటి తహశీల్దార్ ఆలం పోచయ్య లు వారి సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. ఆయా దాడులలో పురాణం రవి, టేకి కనకయ్య, మోటం రాజులు ఆయా కాలనీలలో అక్రమంగా నిలువ చేసి సుమారు 70 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నట్లు డీటీ పోచయ్య తెలిపారు. స్వాదీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు 2.73 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. వీరు ఆహార భద్రత కార్డు లబ్దిదారుల నుండి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు విక్రయించాలనే ఉద్దేశ్యంతో స్థావరాలను ఏర్పాటు చేసుకొని, బియ్యం నిలువ చేసినట్లు తెలిపారు. స్వాదీనం చేసుకున్న బియ్యాన్ని మున్సిపాలిటీ పరిధికి చెందిన డీలర్ కు అప్పగించడం జరిగిందన్నారు. దాడులలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ లు ప్రశాంత్,అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఎస్సై కడగండ్ల మధుబాబు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ ఆదాయానికి గండి కొడుతూ పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా వత్సవాయి మండల పరిధిలోని లింగాల నుంచి మండల కేంద్రంలోకి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై కడగండ్ల మధుబాబు తెలిపారు. ఎస్ఐ మధుబాబు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా వత్సవాయి మండలానికి చెందిన గర్రమల్ల సుబ్బారావు (వీరభద్రం),గర్రమల్ల వీరభద్రం(వెంకటేశ్వర్లు)లు కృష్ణాజిల్లా వత్సవాయి మండలం లింగాల ఏరు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మండల కేంద్రంలోని పలు గ్రామాలకు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు రెండు ట్రాక్టర్లలతో పాటు, సుమారు 6000 రూపాయల విలువచేసే 2.5 టన్నుల ఇసుకను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపుతుందని, ప్రభుత్వ నియమ నిబంధనలు దృష్ట్యా ఇతర రాష్ట్రాలండి అక్రమంగా ఇసుకను తెలంగాణకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మధుబాబు హెచ్చరించారు.

# శారీరక వైకల్యం గల చిన్నారులకు ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహణ.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

బుధవారంఉదయం 10గంటల నుండి చింతకానిమండల పరిధిలోని లచ్చగూడెం హై స్కూల్ ప్రాంగణంలోఉన్న దివ్యాంగ బాలబాలికల భవితా కేంద్రంలో సంవత్సరం లోపు వయసుగల దివ్యాంగ చిన్నారుల నుండి 19 సంవత్సరంలముల లోపు వరకు వయసు గల శరీరకవైకల్యం కలిగి ఉన్నఈ క్రింది సమస్యలు,పుట్టుకతోనే వచ్చే ఫాక్షిక పక్షవాతం(సెరిబ్రల్ పాలసీ), శరీరంలోని కండరాల మధ్య సమన్వయ లోపంతో బాధపడుతూ కూర్చోడంలోనూ నిలబడడంలోనూ అడుగులు వేయడంలోనూ,ఇబ్బంది పడే చిన్నారులకు,మరియు ఇతర శారీరక వైకల్యాల వల్ల తమ పనులు తాము చేసుకోలేని చిన్నారులకు తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో మరియు చింతకానిమండల విద్యాశాఖ అధికారి వీరపునేని శ్రీనివాసరావు ఉచిత ఫిజియోథెరపీ క్యాంపును నిర్వహిస్తున్నాము. దీనికి మన మండల పరిధిలోని శారీరక దివ్యాంగ బాలబాలికలను వారి తల్లిదండ్రులు ఈ ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరానికి తీసుకొని వచ్చి దీన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరినారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
12-03-2025


## ఉత్తర భాగానికి అన్ని అనుమతులు

మొదటి పేజీ తరువాయి)..

ముందు కేంద్రం ఆమోదం కావాల్సి ఉన్న తరుణంలో కేంద్ర మంత్రితో చర్చలు జరిపాం. రెండు నెలల్లోనే అన్ని క్లియరెన్స్‌లు చేసి, కేంద్ర క్యాబినెట్ ఆమోదానికి పంపుతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు' అని మంత్రి తెలిపారు. అలాగే చౌటుప్పల్ (ఎన్‌హెచ్ 65పై) – అమంగల్ – షాద్‌నగర్ – సంగారెడ్డి (ఎన్‌హెచ్ 65పై) మీదుగా నిర్మిస్తున్న త్రిపుల్ ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను ఫైనలైజ్ ప్రకటన చేస్తూ ఆమోదం తెలపాల్సిందిగా కోరినట్టు వివరించారు.

రెండు ప్యాకేజీలుగా హైదరాబాద్–విజయవాడ రహదారి : హైదరాబాద్–విజయవాడ ఆరు లైన్‌ల రహదారిని రెండు ప్యాకేజీలుగా నిర్మించాలని కోరగా అందుకు కేంద్ర మంత్రి గడ్కరీ ఆమోదం తెలిపారని మంత్రి చెప్పారు. ఈ ఆరు లైన్‌ల రహదారిని మచిలీపట్నం వరకు విస్తరిస్తామని, ఇందుకు కన్సల్టెంట్‌ను పిలిచినట్లు గడ్కరీ చెప్పారన్నారు. అయితే, హైదరాబాద్–విజయవాడ వరకు ఇప్పటికే భూసేకరణ పూర్తైనందున త్వరితగతిన ఈ ప్రాజెక్ట్‌కు టెండర్లు పిలవాలని కేంద్రమంత్రిని కోరానన్నారు. ఈ నేపథ్యంలో రెండు ప్యాకేజీలుగా ఈ రహదారిని నిర్మించేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. మొదటి ప్యాకేజీలో మల్కాపూర్–విజయవాడ, రెండో ప్యాకేజీలో విజయవాడ–మచిలీపట్నం వరకు నిర్మాణం జరిపేందుకు గడ్కరీ ఒప్పుకున్నారని, ఇప్పటికే ఆశాఖ అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. రూ. 1,000 కోట్లతో రెండు ఆర్వోలు (రోడ్డు ఓవర్ బ్రిడ్జి) మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. అలాగే శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో 62 కిలోమీటర్లు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ గుండా వెళుతుండటంతో అటవీ అనుమతుల కారణంగా అభివృద్ధి జరగలేదని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. దక్షిణ కాశీగా 12 జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీశైలం ఆలయ దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యం కోసం కేంద్రప్రభుత్వం హైదరాబాద్–శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌ను ప్రతిపాదించిన విషయాన్ని గుర్తు చేశారు.

# ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మిస్తాం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ వస్తున్నాం
- యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం

వర్ధన్నపేట,11మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. వర్ధన్నపేట మండలం లోని (బొక్కల గూడెం) వెంకట్రావు పల్లె గ్రామంలో ఇటీవల జరిగిన ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవికి యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం కృతజ్ఞతలు తెలిపారు. (బొక్కల గూడెం) వెంకట్రా వు పల్లె గ్రామంను పైలెట్ ప్రాజెక్టులో ఎంపిక చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే గ్రామంలో మొదటి దశలో ఒక కోటి 25 లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాం లో పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రూ. 7 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల రూ. 6,500 కోట్ల రూపాయల చొప్పున చెల్లిస్తూనే రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక అవసరాలను తీరుస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాస్త ఆలస్యమైన నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీతోపాటు దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 56 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ వారం చివరిలోగా మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తారని ఎవరు ఆదైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. రైతులకు రైతు భరోసా, రుణమాఫీ అమలు చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలకు సిద్ధపడ్డారని మండిపడ్డారు. ఎవరు ఎన్ని కారు కూతలు కూసిన కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరేదిలేదన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ





- పర్వతగిరి మండలంలో ఎమ్మెల్యే నాగరాజు సుడిగాలి పర్యటన

పర్వతగిరి,11మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



పలు కారణాల వల్ల మృతి చెందిన మృతుల కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. మంగళవారం పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామానికి చెందిన కొంకపాక మాజీ ఎంపిటిసి కరిమళ్ళ మోహన్ రావు అల్లుడు దుగ్యాల నవీన్ కుమార్ అనారోగ్యంతో మరణించగా మంగళవారం ఎమ్మెల్యే నాగరాజు హనుమకొండ స్నేహ నగర్ లోని మృతుడి నివాసానికి చేరుకొని భౌతిక దేహానికి పూలమాల వేసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అదేవిదంగా మండలంలోని రోళ్లకల్లు తండాకు చెందిన బానోతు సువాలి సోమవారం గుండెపోటుతో మృతి చెందగా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుగ్యాల వసంతరావు సోమవారం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, నాయకులు శ్రీరాం, ముదురుకోళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భానుప్రసాద్‌కు అభినందనల వెల్లువ

- వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని

వర్ధన్నపేట,11మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పత్రి బాను ప్రసాద్ కు అభినందనలు వెల్లువెత్తాయి. మంగళవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భానుప్రసాద్ స్వాతి వివాహ వార్షికోత్సవం సందర్భంగా హనుమకొండలోని భానుప్రసాద్ నివాసానికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు చేరుకొని దంపతులను శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తూల్ల రవి, మాజీ ఎంపీటీసీ సురారపు నిరంజన్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు విలసారపు వెంకట్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాంపెల్లి యాదగిరి, మక్సూధ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి

రాయపర్తి,11మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు సోమవారం మృతి చెందాడు. ప్రమాదం పట్ల వర్ధన్నపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయపర్తి గ్రామానికి చెందిన కుంట రాజు తన స్నేహితుడు అయిన వేముల కిరణ్ మృతుని యొక్క టీవీఎస్ టూవీలర్ బైక్ పై తన స్నేహితుడుతో కలిసి ఈనెల 6వ తేదీన కిరణ్ నడుపుచుండగా వర్ధన్నపేటకు వచ్చి పని ముగించుకుని మరల రాయపర్తికి వెళ్తుండగా రాత్రి 7:30 గంటలకు వర్ధన్నపేట శివారు సాయిబాబా దేవస్థానం ముందు చేరుకోగానే వేముల కిరణ్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడిపి ఎదురుగా వస్తున్న లారీ లైటింగ్ హెడ్లైట్ ఫోకస్ కు సడన్ బ్రేక్ వేయడం వలన వెనకాల కూర్చున్న కుంట రాజు ఎగిరి ముందు రోడ్డుపై పడగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో తీవ్ర రక్తస్రావంలో ఉన్న రాజుని, కిరణ్ 108 అంబులెన్స్ ద్వారా వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి అక్కడ నుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ లోని వెల్ నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం సుమారు ఐదు గంటలకు మరణించినట్లు తెలిపారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేసిన పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా



వర్ధన్నపేట,11మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా బహుమతులు అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతలు బండౌతపురం గ్రామ యూత్, అంబేద్కర్ యూత్ సభ్యులకు వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చీటూరి అశోక్ లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ నాయకుడు చీటూరి రాజు, గ్రామ మాజీ సర్పంచ్ డానియేలు, సలీమ్, శివ కుమార్, సృజన, నరేష్, సుధీర్, అభిషేక్, మణి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేశాకే ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలి



వర్ధన్నపేట,11మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు మాదిగలు హాజరై దీక్షలు ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బుధవారం నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో ప్రకారం 15 లక్షలు ఉన్న మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడు 32 లక్షల పైగా ఉన్న మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేయాలని వర్గీకరణ బిల్లు పెట్టేంత వరకు ఉద్యోగ ఫలితాలను విడుదల చేయకూడదని డిమాండ్ చేస్తూ, వర్గీకరణ బిల్లు పెట్టేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ, ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి బిర్రు బిక్షపతి, ఎమ్మార్పీఎస్ యువసేన మండల అధ్యక్షులు మైదం రంజిత్ మాదిగ, జంగిల్ భాస్కర్ మాదిగ, మాసాని సుధాకర్ మాదిగ, మాసాని రవీందర్ మాదిగ, జనగామ చంద్రమౌళి మాదిగ, ముత్యాల నరేందర్ మాదిగ, డెక్క దేవేందర్ మాదిగ, గోలి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందొద్దు

- పర్వతగిరి రిజర్వాయర్ ద్వారా పంటకు సాగునీరు అందేలా కృషి చేస్తా
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పర్వతగిరి,11మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:





పర్వతగిరి రిజర్వాయర్ ఆయకట్టు రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు భరోసా ఇచ్చారు. మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలోని 0.2 పర్వతగిరి రిజర్వాయర్ క్రింద ఉన్న ఆయకట్టు రైతులు తమ పంట పొలాలకు నీళ్లు అందడం లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రిజర్వాయర్ సందర్శించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులు వేసిన పంట పొలాలకు నీళ్ళు అందించలేక జాప్యం చేయడంతో ఇరిగేషన్ అధికారులను మందలించి సంబంధిత ఉన్నతాధికారులతో, జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి త్వరగా నీళ్లు అందించేలా కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి రైతులు ఎవరు ఆందోళన చెందువద్దని, త్వరలోనే 0.2 టిఎంసిలో పర్వతగిరి రిజర్వాయర్ ద్వారా నీళ్ళు అందించే విధంగా సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఈఎంసి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మండల, గ్రామ స్థాయి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టెస్కాబ్ చైర్మన్ మార్నేనిని కలిసిన కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు తూల్ల రవి

వర్ధన్నపేట,11మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

నూతనంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయిన తూల్ల రవి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావును కలిశారు. మంగళవారం హనుమకొండలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావును కాంగ్రెస్ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి



శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ల్యాబర్తి మాజీ ఎంపీటీసీ సూరారపు నిరంజన్, ఎస్సిఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (12-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/12/2025 6:08 AM Page 9



## నాలుగు దశాబ్దాలుగా

# కాలుష్య కోరల్లో మూసి జీవనది

- చౌటుప్పల్ ప్రాంత అన్నదాతల పచ్చని పొలాలు, భూగర్భ జలాలను కలుషితం చేస్తూ కబళిస్తున్న దివీస్ ఇతర రసాయన పరిశ్రమల కాలుష్యం?
- యదేచ్ఛగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులతో ఫార్మా, కెమికల్ పరిశ్రమల ఏర్పాటు
- తాళ్ల సింగారం స్వాములవారి లింగోటం గ్రామాల మధ్య పిల్లాయిపల్లి మూసి కాలువకు గండి కొట్టి సృష్టించబడుతున్న కృత్రిమ కుంటలు.. మూసి నీటి తరలింపు
- నిత్యం విషం చిమ్ముతున్నా.. కండ్లున్న కబోదులుగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు..
- 'సుభాష్ పాలేకర్ ప్రకృతి వ్యవసాయానికి, జీవవైవిధ్యానికి మ్రోగుతున్న ప్రమాద ఘటికలు'?
- రైతులకు సాగునీటి సరఫరా పేరిట మూసి కాల్వకు గండి. !
- అక్రమంగా పొలాల మధ్య నుండి పైప్ లైన్ ద్వారా తరలించుకపోతున్న దివీస్, ఇతర ఫార్మా పరిశ్రమలు ?
- సృష్టించబడ్డ రోడ్డుకు అడ్డంగా పైపులు.. ప్రజలు, రైతులు, గీత కార్మికులు, పశువులు, గొర్రెల కాపరులకు ఇబ్బందులు?
- ఫిర్యాదులు చేసిన కండ్లున్న కబోదులుగా వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు
- చౌటుప్పల్ ఇరిగేషన్ శాఖ అధికారుల వ్యవహార శైలిపై మండిపడుతున్న అన్నదాతలు
- ఎట్టకేలకు ప్రకృతి సేద్యం రైతు బొంగు చంద్రశేఖర్ యాదాద్రి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు
- రోడ్డుకు అడ్డంగా వేసిన పైపులను తొలగించమని చౌటుప్పల్ ఆర్డీవోకు మౌఖిక ఆదేశాలు
- సుభాష్ పాలేకర్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిని స్వయంగా పరిశీలిస్తానని రైతుకు హామీ ఇచ్చిన జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్



పిల్లాఇ పల్లి మూసి కాలువకు గండి కొట్టిన ప్రదేశం..



పంట పొలాల మధ్య అక్రమంగా వేసిన రోడ్డుకు అడంగా వేసిన భారీ పైపులు..



భారీ యంత్రాలతో పొలాల మధ్యలో నుండి పైప్ లైన్ వేస్తున్న దృశ్యం



పిల్లాయిపల్లి మూసి కాల్వకు గండిగొట్టి పక్కనే కుంట

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

మూసీ కృష్ణా నదికి ఉప నదిగా పిలిచేవారు. హైదరాబాద్ నగరం మధ్య నుండి ప్రవహించేది మూసి నదికి జీవనదిగా ప్రజలు పిలిచేవారు. భాగ్యనగర్ వాసులకు త్రాగునీటి అవసరాలను తీర్చడానికి నాటి నైజాం పాలకులు మూసి ఉప నదిపై హుస్సేన్ సాగర్ సరస్సును 1578లో నిర్మించి నట్లు చరిత్రకారులు తెలుపుతున్నారు. రంగారెడ్డి జిల్లా వికారాబాద్ సమీపంలోని అనంతగిరి కొండల్లో పుట్టిన పవిత్ర మూసి నది నల్లగొండ జిల్లా వాడపల్లి సమీపాన 134 కిలోమీటర్ల మేర ప్రవహిస్తూ కృష్ణా నదిలో కలుస్తుంది. 1980 దశకం నుండి హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలతో పాటు మెదక్ పటాన్ చెర్వు,మియాపూర్ జీడిమెట్ల, మల్కాజ్‌గిరి, కాటేదాన్ చర్లపల్లి, సిద్దిపేట జిల్లాల గుండా నల్గొండ జిల్లాలోని మూసి పారివాహక ప్రాంతాలలో కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సిపీసీబి) కేంద్ర పర్యావరణ, అటవీ వాతా వరణ మార్పుల మంత్రిత్వశాఖ తోపాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు పోటీపడి ఫార్మా (ఔషధాల తయారీ) పరిశ్రమలతో పాటు ప్రాణాంతక విషం చిమ్మే రసాయన పరిశ్రమల స్థాపన కోసం ఇదేచ్ఛగా అనుమతుల ను గతంలో.. ప్రస్తుతం మంజూరు చేశారు చేస్తున్నారు. అంతేగాక హైదరాబాద్ నగరంలోని కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్, నర్సింగ్ హెూమ్స్‌ల వ్యర్ధాలను బయో మెడికల్ చేయకుండా మూసిలో కలప డం, అంతేగాక వేలాది కోళ్ల ఫారాల నుండి వెలుపడే వ్యర్ధాలను చారిత్రాత్మక మూసి కాలువలో కలపడంతో నేడు ఆ మూసి ప్రాణాంతక కాలుష్య భరిత మూసి నదిగా మిగిలిపో యిందని చరిత్రకారులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. దిన దినం అభివృద్ధి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జిల్లాలలో ఏర్పాటు చేసుకున్న వేలాది ఔషధాల తయారీ ఫార్మా కంపెనీలలో 10 ఫార్మా కంపెనీలు భారత దేశంలోనే ఖ్యాతి సాధించాయి. వాటి పరిశ్రమల నుండి వెలుపడే ప్రాణాంతక వ్యర్ధాలను శుద్ధి ట్రీట్మెంట్ చేయకుండా మూసి నదిలో ప్రవహింప చేయడం, అదేవిధంగా వేలాది కెమికల్ కంపెనీస్ ద్వారా నిలబడే విషవాయువు, కలుషిత ప్రాణాంతక వ్యర్ధాలను కూడా మూసి కాలువలో నేరుగా వదలడం అనాదిగా జరుగుతుంది. అంతేగాక ఆ కెమికల్ వ్యర్ధాలను రాత్రిపూట వేలాది ట్యాంకర్ల ద్వారా మూసిలో పారబోయడం యదేచ్ఛగా జరుగుతుంది. అంతేగాక తెలంగాణలో పౌల్ట్రీ పరిశ్రమ దేశంలోనే రికార్డ్ స్థాయిలో నెలకొల్ప బడ్డాయి. వాటి వ్యర్ధాలను గుట్టు చప్పుడు కాకుండా మూసి లో కలపడం పరి కొనసాగుతున్నది. ఈ పరిశ్రమల నుండి వెలుపడే ప్రాణాంతక కాలుష్యాలు భూగర్భజలాలను కలుషితం చేయడంతో మానవ జాతికి, పశుసంపద కు హాని చేసే పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వాలు యదేచ్ఛగా పోటీపడి అనుమతులు మంజూరు చేసిన సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆఫ్ ఇండియా, పర్యావరణ అటవీ వాతావ రణ మార్పుల మంత్రీత్వ శాఖ, నీటి కాలుష్య నివారణ నియంత్రణ అధికారులతో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు తమ విధులను మరిచి బాధ్యతా రాహిత్యంగా ప్రేక్షక పాత్ర వహించడంతో నాటి పవిత్ర తాగునీటి జలాలతో కూడుకున్న మూసి ప్రస్తుతం ప్రాణాంతక కాలుష్యంతో ప్రమాద భరితంగా మూసి పారి వాహక ప్రాంతమంతా కొట్టి మిట్టాడుతుంది. నేషనల్ క్యాపిటల్ రీజియన్ ఏరియా యాక్ట్ 2021 అనుసరించి ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ చేయాల్సిఉన్నప్పటికీ వారు ఉదాసీన వైఖరి అవలంబించడంతో మూసి పారివాహక ప్రాంత భూగర్భ జలాలు కలుషితమై మానవాళికి, పశు సంపదకు కబళించే స్థాయికి చేరుకుంది. అంతేగాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతించిన వేలాది పరిశ్రమలు వెదజల్లే పర్టిక్యులేటర్ పదార్థాలు (ఓపిఎం 2, ఓపిఎం 10) ఓజోన్ (03) కార్బన్ మ్నోనాక్సైడ్ (సిఓ) నైట్రోజన్ డయాక్సైడ్ (ఎన్ఓ2) సల్ఫర్ డయాక్సైడ్ (ఎస్ఓ 2) లీక్ (పి బి), అమ్మోనియా (ఎన్ హెచ్ 3) కాలుష్య రకాల ప్రమాణాలను సెంట్రల్ కాలుష్య నియంత్రణ మండలి న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మం డలి అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టా ల్సింటుంది. అంతేగాక సెంట్రల్ టాస్క్ ఫోర్స్ అధికారులతో పాటు ఫారెస్ట్, పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి కాలుష్యం వ్యదజల్లడమే గాక వాటి వ్యర్ధాలను మూసి పారివాక ప్రాంతంలో ప్రవహింపచేసే కంపెనీలపై క్రిమినల్ చర్యలతోపాటు శాఖపరమైన చర్యలు చేపట్టాల్సి ఉంటుందని పర్యావరణ ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక ఇన్వైర్మెంట్ పబ్లిక్ హియరింగ్ ఆర్గనైజర్, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజర్లు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. సంబంధిత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు దశాబ్దాల తరబడి చర్యలు తీసుకోకపోవడంతో మూసి పారివాహక ప్రాంతాలలో 50 మీటర్ల మేర భూగర్భ జలాలు కలుషితం కావడంతో రైతులు, ప్రజలు శ్వాసకోశ వ్యాదులతో పాటు ఊపిరితిత్తుల, కంటి వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులతో అంగవైకల్యం ఏర్పడి 30 సంవత్సరాలకే 70 సంవత్సరాలు మాదిరిగా మారిపోతున్నారని, ఈ కాలుష్య జలాలతో పండించిన పంటలు ప్రజలు తినలేక పోతున్నారని, మూసి పరివాహక ప్రాంతాలలో కలిగి ఉన్న కల్లుగీత పరిశ్రమల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని పర్యావరణ శాస్త్రవేత్తలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అంతేగాక హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కలిగి ఉన్న సుమారు 12 వేల ఫార్మా కంపెనీలు, మరియు వేలాది కెమికల్ కంపెనీల ద్వారా మూసి వాగులో కలుపుతున్న రసాయనాలను గుర్తించి అట్టి పరిశ్రమల యజమానులపై కఠిన చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మూసీని సుందరీకరణ, పునరుజ్జీవనదిగా మార్చి ప్రజల మాన ప్రాణాలతో పాటు, జంతు సంపదను రక్షించాలని, భవిష్యత్తులో, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుల ద్వారా సాజసిద్ధమైన మూసిజీవనదిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైననే కాక సంబంధిత అధికారులపై కూడా ఉంది. ఈ నేపథ్యంలో మూసి పారివాహక ప్రాంతంలో కలిగి ఉన్న పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి, కాలువల ఆధునీకరణ, కాలువల లోతు, వెడల్పు పెంచడం, గ్రేడ్ వాల్ నిర్మాణం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. అందులో పిల్లాయి పల్లి కాలువ కోసం ప్రత్యేకంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కృషితో రూ.95 కోట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చౌటుప్పల పరిధిలోని అంకిరెడ్డిగుడెం గ్రామ పరిధిలో గతంలో నిర్మించబడ్డ దివిస్ రసాయన పరిశ్రమతో పాటు ఇతర పరిశ్రమల ద్వారా వేలుపడుతున్న విషతుల్యం రసానయాలు భూగర్భంలో ఇంకి పోవడంతో పరిసర ప్రాంతాల భూగర్భ జలాలు విషతుల్యం అవుతున్నాయని ఆ ప్రాంత రైతులు పలుమార్లు చౌటుప్పల్ ఆర్డీవో, తాసిల్దార్, చిన్న నీటిపారుదల శాఖ అధికారులకు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేస్తూన్న స్పందించకపోవడం గమనార్హం. అయితే ఈ మధ్యకాలంలో దివిస్ పరిశ్రమ అవసరాల కోసం ఆ పరిశ్రమ అధికారులు పిల్లాయిపల్లి మూసి కాల్వకు గండికోట్టి సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతి లేకుండా సేంద్రీయ వ్యవసాయం చేసే రైతుల పొలాల నుండి భారీ యంత్రాలతో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా ఏర్పాటు చేస్తున్న కృత్రిమ కుంటలు సృష్టించి వాటి ద్వారా రైతులకు కలుషిత నీరు ఇస్తున్నామంటూ తరలించుకపోయేందుకు చేస్తున్న ప్రయత్నాలను కర్షకులు అడ్డుకున్నారు. సంబంధిత శాఖ అధికారులు ఇటువంటి చర్యలు చేపట్టకపోవడమేగాక దివీస్ పరిశ్రమ ప్రయత్నాలను అడ్డుకున్న రైతులు, గొర్ల కాపర్లు, గీతా కార్మికులు వారి వారి పనులకు వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా పైపులు వేసి ప్రజల రాకపోకలను అడ్డుకుంటుంన్నారంటూ చౌటుప్పల్ మండలం తాళ్లసింగారం గ్రామానికి చెందిన సుభాష్ పాలేకర్ వ్యవసాయ పద్ధతుల ద్వారా ప్రకృతి పెన్షన్ చేస్తున్న బొంగు చంద్రశేఖర్ ప్రజావాణిలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అందించిన జిల్లా కలెక్టర్ రోడ్డుకు అడ్డంగా వేసిన పైపులను వెంటనే తొలగించాలంటూ చౌటుప్పల్ ఆర్డిఓ కు టెలిఫోన్ ద్వారా మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. సమయం చూసి ప్రకృతి వ్యవసాయం చేసే మీ పంట పొలాలను పర్యవేక్షిస్తానంటూ హామీ కూడా ఇవ్వడం జరిగింది. అంతేగాక ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై సమగ్రంగా విచారించి నివేదిక పంపాలంటూ ఆదేశించినట్లు ప్రకృతి వ్యవసాయం చేసే రైతు బంధు చెత్త శేఖర్ కు తెలిపినట్లు తెలిసింది. ఏది ఏమైనా ప్రభుత్వనిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వ ఇరిగేషన్ శాఖకు చెందిన పెల్లాయిపల్లి మూసి కాలువకు గండికోట్టి రైతుల పంట పొలాల మధ్య నుండి వేస్తున్న పైప్ లైన్ అక్రమాలపై సమగ్రంగా విచారణ జరిపి ఆరుగాలం కష్టపడి జీవించే రైతులకు న్యాయం చేయాలని ఆ ప్రాంత రైతులు జిల్లా కలెక్టర్ తో కోరుచున్నారు.

## సర్కారును చీల్చి చెండాడుదాం

మొదటి పేజీ తరువాయి)..

సమయానికి ముందే సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. బీఆర్ఎస్ మీద రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని, వేస్తున్న నిందలను బలంగా తిప్పికొట్టాలని చెప్పారు. దాదాపు మూడు గంటలపాటు సాగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశం పలు అంశాలను చర్చించింది. ప్రజా సమస్యల మీద ఉభయసభల్లో ప్రతిభావంతంగా పోరాడేందుకు, సభ్యులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకునేందుకు వీలుగా డిప్యూటీ లీడర్లను నియమించనున్నట్టు కేసీఆర్ ప్రకటించారు. సమావేశంలో పార్టీ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌లో రైలు హైజాక్

మొదటి పేజీ తరువాయి)..

ప్రయాణికులను బందీలుగా చేసినట్లు తెలిపారు. ట్రైన్ హైజాక్‌కు అడ్డుకునేందుకు యత్నించిన సైనికుల్లో కొందరిని కాల్చి చంపినట్లు స్థానికి వార్త సంస్థలు వెల్లడిస్తున్నాయి. కాల్పుల్లో ట్రైన్ డ్రైవర్ గాయపడ్డారు. వెంటనే పాకిస్తాన్ ప్రభు త్వం అదనపుసైనిక బలగాలను, సహాయ బృందాలను హుటాహుటిన ఘటనా స్థలికి పంపిం ది. తీవ్రవాదులను మట్టుపెట్టి ప్రయాణికులు అందరినీ రక్షస్తామని ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. పాకిస్తానీ ఆర్మీ చేసిన దాడిని తిప్పికొట్టామని, 182 మందిని బందీలుగా పట్టుకున్నామ ని బిఎల్ ఏ ప్రకటించింది. పాక్ సైన్యం వైమానికదాడులు ఆపకపోతే, మొత్తం బందీలందరినీ చంపివేస్తామని హెచ్చరించింది. ఏదైనా సైనిక చర్యకు పూనుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేసింది. ఏదైనా జరగరానిది జరిగితే బందీలను హతమార్చుతామని, దీనికి పాక్ ప్రభుత్వానిదే బాధ్యత అని బిఎల్ఎ ప్రకటించింది.

## అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు కృషి చేయాలి

- మానవ అక్రమణరవాణా అంశంపై అవగాహన కల్పించాలి
- జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్యాదేవి





హనుమకొండ,11మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త: మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుము బిగించాలని వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్యాదేవి అన్నారు. మంగళవారం హనుమకొండ డిఆర్డిఏ సమావేశ మందిరంలో మండల స్థాయి సిబ్బంది (సీసీ, ఏపిఎం) లకు మానవ అక్రమ రవాణా అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్య దేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవ అక్రమ రవాణా మూలాలను గుర్తించడం, ఇట్టి అంశాలపై ప్రతి కుటుంబ పరంగా ప్రతి సంఘం పరంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం ద్వారా నిర్మూలించవచ్చని, మానవ అక్రమ రవాణా ద్వారా లైంగిక దోపిడీ, అవయవ దోపిడి, శ్రామిక దోపిడీ, డ్రగ్స్ రవాణా లాంటి అసాంఘిక కార్యక్రమాలపై తరచూ ప్రజలను చైతన్యం చేయాల్సిందిగా మండల స్థాయి సిబ్బంది సీసీలు, ఏపీఎం లతోపాటు గ్రామస్థాయిలో పనిచేస్తున్న వివోఏ లకు పిలుపునిచ్చారు. శిక్షణలో ట్రేనర్స్ ముఖ్య ఈశ్వర్, కిరణ్, కృష్ణమూర్తిలు మానవ అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్, సంబంధిత చట్టాలు, మొదలగు అంశాలను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అధికారులు మునిగాల దయాకర్, భవాని, అనిత, సరిత వివిధ మండలాల ఏపీఎంలు వేణు, సురేష్, మహేందర్, సీసీలు గోలి కొమురయ్య, సుజాత, పద్మ, శారద, శ్రీలత, రమేష్, ఏకాంబరం, కట్టయ్య తదితరు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999